



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 02 ఆగస్టు 2025

పేజీలు 15





జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ సొంత శాఖ అయిన పరిశ్రమల శాఖలో దుర్భర పరిస్థితి నెలకొంది. అనంత యువతకు మంచి ప్రోత్సాహం అందించి అభివృద్ధి దిశగా పయనింపజేయాలన్న ఆయన సంకల్పం ఇలాంటి అధికారుల తీరు వల్ల ఆ శాఖ ప్రతిష్టకు మాయని మచ్చగా మారుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే.. ఎవరు ఆ చండశాసనుడు.. ఎక్కడ ఏమి ఉద్ధరించి ఇక్కడికి వచ్చాడు.. ఈయన వేధింపుల వల్ల చోటుచేసుకున్న పరిణామాలు ఏమిటి.. అసలు ఏం జరిగింది.. ఏపీఐఐసి లో జరుగుతున్న చీకటి కోణాలన్నీ నేటి దిన పత్రిక సూర్య వరస కథనాల రూపంలో వెలుగులోకి తీసుకురాబోతోంది.

**జిల్లా ఇన్చార్జ్ మంత్రి సొంత శాఖలో దుర్భర పరిస్థితి**

కరవు కాటకాలతో కునారిల్లుతున్న అనంత జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంతో ఊతం ఇవ్వాల్సిన శాఖ అది. ఎస్సీ ఎస్టీ యువతకు పారిశ్రామిక వాడలు నెలకొల్పేందుకు భూములపై సబ్సిడీ కూడా ఈ శాఖ ఇస్తుంది. యువత భవితకు పునాది వేయా ల్సిన ఈ శాఖలో ఓ చండశాసనుడు ఆ శాఖ ప్రతిష్ఠకే భంగం కలిగిస్తున్నాడన్న ఆరోపణలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతున్నాయి.

APIIC
The Future is Here

# చండశాసనుడు..!

## పరిశ్రమల శాఖలో వేధింపుల పర్వం...
## గగ్గోలు పెడుతున్న సిబ్బంది...

ఈ అధికారి వ్యవహార శైలి పట్ల ఉద్యోగ సిబ్బంది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈయన ఇక్కడ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆయన పనితీరు సర్వత్ర విమర్శల పాలవుతోంది. తాను చెప్పిందే శాసనంగా... మోనార్క్ మెంటాలిటీతో పరిశ్రమల శాఖలో వేధింపుల పర్వానికి తెరతీయడంతో ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది అతని వేధింపులను తాళలేక గగ్గోలు పెడుతున్నారు. మరి ఆ అధికారి పట్ల ఉన్నతాధికారులు కఠిన వైఖరి అవలంబించకపోతే తాము ఇక్కడ పనిచేయలేము మహాప్రభో అంటూ ఇక్కడి ఉద్యోగ సిబ్బంది వాపోతున్నారంటే ఆ చండశాసనుడి వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అవగతమవుతుంది.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిది



## పేదల సమగ్రాభివృద్ధికి
# ఎన్‌డిఏ కూటమి కట్టుబడి ఉంది

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత మాదే
- రూ.60 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- అధిక వడ్డీ మాఫియా పై ఉక్కు పాదం
- మంత్రి సత్య కుమార్ యాదవ్

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్: పేదల సమగ్రాభివృద్ధి నువ్వు భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమం ఫలాలు అందించే బాధ్యత మాదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని 7వ వార్డులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాలలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు చిలకమ్మ మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొని, పలు సంక్షేమ మరియు అభివృద్ధి చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, పట్టణ అభివృద్ధి, న్యాయ పరిరక్షణపై

మిగతా 2లో



## కాంబోడియా దేశం నుండి ఫేక్ యాప్‌ల ద్వారా
# ఢిల్లీ కేంద్రంగా మోసం..

**ఇప్పటివరకు రూ.20 కోట్ల కరెన్సీ, ఢిల్లీ కేంద్రంగా కాంబోడియా దేశం పంపిన యూజర్లు.**

**వీరి గుట్టు రట్టు చేసిన అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్**

**ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.41,లక్షలు స్వాధీనం**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : కాంబోడియా దేశం నుంచి ఫేక్ యాపుల ద్వారా ఆపరేట్ చేసి ఢిల్లీ కేందంగా ఫ్రాడ్ చేసి డబ్బులు అకౌంట్ లోకి వేయించుకున్న నేరగాళ్లపై ఉక్కు పాదం మోపిన జిల్లా ఎస్పీ. ప్రధాన నిందితులు వెస్ట్ ఢిల్లీకి చెందిన శ్యామ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన ధర్మేందర్ సింగ్. తెలంగాణ రాష్ట్రం జీడిమెట్లకు చెందిన దుర్గా సాయి ప్రసాద్. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వడ్లమూడి ఫణి కుమార్, కొంగతి కృష్ణ లు. ప్రధాన నిందితులు. మీరు పక్కా ప్లాన్ చేసి ఫేస్బుక్లో నరసింగప్ప అనే వ్యక్తికి ఇన్వెస్ట్మెంట్

మిగతా 2లో



## శ్రీ సత్యసాయి శత జయంతి
# వేడుకలకు విచ్చేయండి..
## ప్రధానమంత్రిని కోరిన శ్రీ సత్యసాయి ట్రస్టు సభ్యులు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఈ ఏడాది నవంబర్‌లో జరిగే శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు విచ్చేయాలని శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు. గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్, రామసుబ్రహ్మణ్యం, ర్యుకో హీరా, నాగానందా తో పాటు శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండే, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి లు కలిశారు. నవంబర్ లో జరిగే శ్రీ సత్య సాయి జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీ సత్యసాయిబాబా తో గడిపిన చిరస్మరణీయ క్షణాలను గురించి కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సత్యసాయిబాబాతో కలిసిన చిత్రపటాన్ని ట్రస్టు సభ్యులు ప్రధానికి అందజేశారు. శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు ప్రధానమంత్రితో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నట్టు ట్రస్ట్ వర్గాలు పేర్కొన్నాయి.

## ప్రకాష్ రెడ్డికి నిద్రలో కూడా
# పరిటాల రవి గుర్తుకొస్తున్నారు
## నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి పోతున్నావ్..

**పాపం పేటలో ఇంటింటికి పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**

08




## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్, మార్కెట్ యార్డ్ చైర్మన్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోస పింఛన్లు పంపిణీ కార్యక్రమం లో భాగంగా మండలం లో మాడెనహళ్లి పంచాయతీ లో శుక్రవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు... ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలలో గతంలో ఇచ్చే కంటే రెట్టింపుతో ఇచ్చే పింఛనను లబ్ధిదారులు సంతోష వ్యక్తం చేస్తున్నట్లు హనుమంతు రెడ్డి అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎస్ శ్రీనివాసులు, తెదేపా నాయకులు, హనుమంతు, శివలింగ, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండలం బేలోడు గ్రామంలో ఎన్టీఆర్ బరోసా పథకం కింద నూతనంగా మంజూరు అయినా వితంతు పింఛన్లు టిడిపి యువ నాయకుడు సంజీవ సచివాలయ సిబ్బంది తో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ అటు సమాజంలో ఇటు కుటుంబంలోనూ పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతోందని అన్నారు. ఈనెల నుండి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. బేలోడు గ్రామంలోకొత్త పెన్షన్లు మంజూరయ్యాయనీ తెలిపారు. శుక్రవారం గుమ్మగట్ట మండలం, బేలోడు గ్రామంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. అదనంగా పేదలకు అందుతుందన్నారు. ప్రతినెల ఇవ్వటం జరుగుతొందన్నారు. , వితంతు వులకు, దివ్యాంగులకు, మంచానబడిన అస్వస్థులకు ఈ సొమ్ము అందిస్తున్నట్లు వివరించారు. లబ్ధిదారులకు ప్రతి నెల ఇంటి వద్దకే వెళ్ళి , పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాంబోడియా దేశం నుండి ఫేక్ యాప్‌ల ద్వారా ఢిల్లీ కేంద్రంగా మోసం..

▸▸ మొదటి పేజీ తరువాయి



టిప్స్ ఇస్తాము అని కాంబోడియా దేశం నుంచి వాట్సప్ గ్రూపులో జాయిన్ చేశారు. నరసింగప్ప నుంచి కోటి 73 లక్షల, రూపాయలను కరెంట్ అకౌంట్లో ద్వారా ఐదుగురు వ్యక్తులు డబ్బును కాజేశారు. కొన్ని రోజుల తర్వాత మీ నగదు వస్తుందని నమ్మబలికారు. విత్డ్రా చేసుకున్నందుకు వెళ్లిన నరసింగప్పకు అకౌంట్ ఓపెన్ కాలేదు. దీంతో కంగారుపడిన బాధితుడు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు రాయదుర్గం పోలీసులు జిల్లా ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో పక్క ప్రణాళికతో సైబర్ క్రైమ్ అనుసందంగా ఉన్న యాప్లను పరిశీలించి, ఒక్కొక్క లింకును చేదిస్తూ ఐదు రాష్ట్రాల వ్యక్తులను వారి అకౌంట్లకు ఇచ్చిన ఆధార్ల నంబర్ల ఫోన్ నెంబర్ల ద్వారా వారిని కనిపెట్టి ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. వారి వద్ద నుంచి 41 లక్షల నగదును ఏటీఎం కార్డులను పాస్బుక్కులను స్వాధీనం చేసుకున్నారు అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. సైబర్ వలలో మోసపోకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి క్రైమ్ లలో బాధితులు నష్టపోకుండా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు ప్రక్క ప్రణాళికతో కరెంట్ అకౌంట్లను కట్టుదిట్టమైన సెక్యూరిటీ ఏర్పాటు చేస్తే తప్ప కరెంట్ అకౌంట్ ల ద్వారా డబ్బులు వేసుకోవడం తీసుకోవడం లాంటివి కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తే ఇలాంటి మోసాలను అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేసిన రాయదుర్గం సీఐ వెంకటరమణ కనేకల్ ఎస్సై నాగ మధు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

## పేదల సమగ్రాభివృద్ధికి ఎన్‌డిఏ కూటమి కట్టుబడి ఉంది

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎంతటి ప్రాముఖ్యత ఇస్తున్నదీ ఈ కార్యక్రమాల ద్వారా స్పష్టమవుతోంది. ముందుగా, ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 633 మందికి కొత్త స్పౌజ్ పెన్షన్లు మంజూరవ్వగా, అందులో ధర్మవరం పట్టణానికి చెందిన 217 మంది లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి, పెన్షన్లు అందజేశారు. ప్రతి లబ్ధిదారుతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలు, జీవన పరిస్థితులపై అవగాహన పొందారు. పెన్షన్‌లు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాక, ప్రభుత్వ శ్రద్ధకు, మానవీయ సంబంధానికి గుర్తు అని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు గౌరవం చూపించే విధంగా వారి చెంతకు మేము స్వయంగా వెళ్లి అందిస్తున్న పెన్షన్‌లు, మా పాలన ప్రజల జీవితాలకు ఎంత దగ్గరగా ఉందనేది నిరూపిస్తున్నాయి, అని అన్నారు. 7వ వార్డులో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పైప్లైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. శానిటేషన్ లోపాలు, కనెక్టివిటీ సమస్యలు వంటి సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేదని, వాటిని అధిగమించేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, దీర్ఘకాలిక మౌలిక వసతులు కల్పించే దిశగా ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన అడుగు, అని చెప్పారు. పనుల్లో నాణ్యతపై రాజీపడకుండా, వరదలను తట్టుకునే విధంగా మౌలిక నిర్మాణాలు ఉండాలని



కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ధర్మవరం పట్టణం లో పెరిగిపోతున్న వడ్డీ మాఫియా వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. అధిక వడ్డీలు వసూలు చేసి పేద ప్రజలను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న లొంగని వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. ఇకపై ఎవరి పైనా అక్రమ వడ్డీ వసూళ్ల పేరుతో బాధితులను వేధిస్తే, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయిస్తాం. పోలీసులు ఎవ్వరైనా వడ్డీ వ్యాపారులకు మద్దతుగా వ్యవహరించాలనుకుంటే, ఈ నియోజకవర్గం వారికోసం కాదు. ప్రజల న్యాయానికి, అధికార వ్యవస్థ సంబంధాలను తెంచుకుని నిలవాలి, అని మంత్రి గారు గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డు ఛైర్పర్సన్ అంబటి అరుణ శ్రీ, ఈ.ఈ. సాయి కృష్ణ, డి.ఈ ప్రభుదాస్, డి. ఈ వీరేష్, టి.పి.ఆర్.ఓ విజయ్ భాస్కర్, సచివాలయ సిబ్బంది, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు నబి రసూల్, పామిశెట్టి శివశంకర్, టిడిపి నాయకులు పల్లపు రవీంద్ర, శ్రీనివాసులు, జనసేన నాయకులు రాజారెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్



కనేకల్లు, మేజర్ న్యూస్ : పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండడా నికి ఆనాటి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు అన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం కింద మంజూరైన పెన్షన్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆనందరాజులు, కన్వీనర్ లాలెప్ప, మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ బాషా తో కలిసి శుక్రవారం పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు మాట్లాడుతూ పేద బడుగు, బలహీన, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలోనే సీసీ రోడ్డు మరియు తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు చదువుతున్న అందరికీ పథకం వర్తింప చేసేలా చేసి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడన్నారు. హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తూ పూర్తి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోని రాష్ట్రం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అధోగతి పాలు అయింది రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ నాగరాజు, మిల్లు నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## గంగవరంలో తల్లిపాల వారోత్సవాలు

### పాల్గొన్న ఏసిడిపిఓ, సూపర్వైజర్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఏసిడిపిఓ ఎల్లమ్మ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఏఎన్ఎం సునీత అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్ల పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏ సి డి పి ఓ సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు వారోత్సవాలను వారం రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని, బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప, ఏ ఇతర ద్రవ పదార్థాలు తాగించకూడదని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి యొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రు పాలు) అమృతం లాంటిదని, వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని, తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడుకు కూడా పోషణను ఇస్తుందన్నారు, తల్లిపాలలో ఉన్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలలో ఉండవని స్పష్టం చేశారు, మరి ముఖ్యంగా తల్లి పాలు శిశువును న్యూమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయని తెలిపారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలు బ్యానర్ పట్టుకొని అధికారులు అంగన్వాడీ సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## నేడు, పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాలో జమ...

### మండల వ్యవసాయ అధికారి శుభకర్ ప్రకటన...



కూడేరు మేజర్ న్యూస్: అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ మొత్తం రూపాయలు కలిపి 7000 రూపాయలు రైతుల ఖాతాలో శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు, అన్నదాత సుఖీభవ ఒక్కొక్క రైతుకు 5000, ప్రధానమంత్రి కిసాన్ 2000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందిఅని అన్నారు. ఇందులో భాగంగా కూడేరు మండల వ్యాప్తంగా 9,454 మంది రైతులకు గాను అన్నదాత సుఖీభవ కింద 4.73 కోట్ల రూపాయలు, అలాగేపీ ఎం కిసాన్ కింద 1.89 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 6.62 కోట్ల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులు ప్రత్యక్ష ప్రసారం వీక్షించడం కొరకు ఆయా గ్రామ పంచాయితీ సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని.కావున మండలంలోని ప్రతి రైతు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి లబ్ధి పొందగలరని ఆయన రైతులకు సూచించారు.

## పోలీసు ఉద్యోగం సాధించిన యలగలవంక గొల్ల రాఘవేంద్ర



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలగలవంక గ్రామానికి చెందిన గొల్ల రాఘవేంద్ర పోలీస్ ఉద్యోగం సాధించాడు. వివరాల్లోకి వెళితే యలగలవంక గ్రామానికి చెందిన రైతు గొల్ల చంద్రన్న, జయమ్మ కుమారుడు జి. రాఘవేంద్ర శుక్రవారం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో 136 మార్కులు సాధించి పోలీస్ ఉద్యోగం సాధించాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉండగా రాఘవేంద్ర పెద్ద కుమారుడు అని తెలిపారు. కానిస్టేబుల్ గా ఎంపికైన రాఘవేంద్ర ను గ్రామస్తులు, తోటి స్నేహితులు అభినందించారు.

## నూతన పెన్షన్లను పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండల వ్యాప్తంగా కొత్తగా 94 పెన్షన్లు మంజూరయ్యాయని, పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప గ్రామానికి కొత్త పెన్షన్లను జిల్లా టిడిపి కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సచివాలయ సిబ్బంది వారి చేతులమీదుగా కొత్తగా వచ్చిన పెన్షన్ లబ్ధిదారులకు పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ వస్తుందని, ఇది నిరంతర ప్రక్రియని అని అందులో భాగంగా కొత్తగా పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలాజీ, అనిల్ కుమార్, శివ, పర్వతయ్య, పెన్షన్ లబ్ధిదారుల తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం

### సిహెచ్ఓ నాగ రంగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని, ఇవే బిడ్డకు దివ్యమైన ఔషధంగా భావించాలని, పుట్టినప్పటినుంచి కనీసం ఆరు మాసాల దాకా బిడ్డకు తల్లిపాలు తాపించాలని సిహెచ్ఓ నాగ రంగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆమిద్యాల అంగన్వాడి కేంద్రం 4లో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. నవజాత శిశువుల సరైన ఎదుగుదల పట్ల తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. అందుకే తల్లిపాల విశిష్టతను గర్భవతులు, బాలింతలకు తెలిపేందుకు ప్రతి ఏడాది ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక సమాజంలో చాలామంది బిడ్డకు తల్లిపాలు పట్టడం లేదని, ఉద్యోగాలు, బిజీ లైఫ్, సౌందర్యం తగ్గుతుందనే అపోహ వంటి కారణాలతో పిల్లలకు డబ్బా పాలను అలవాటు చేస్తున్నారని తెలిపారు. ఇది శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, అంగన్వాడీ కార్యకర్త ఝాన్సీ, అంగన్వాడి, వైద్య ఆరోగ్య సిబ్బంది, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## వితంతు పింఛన్లు పునరుద్ధరించడం...
# మహిళల పాలిట వరం

### తెదేపా ఆధ్వర్యంలో స్పౌజ్ కేటగిరి కింద మంజూరైన 38 వితంతు పింఛన్ల పంపిణీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా కింద వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు (మగ) మరణిస్తే బాధితుని భార్యకు ఎలాంటి దరఖాస్తు చేయకుండానే నిబంధనలు సడలించి తిరిగి అదే పింఛను వితంతు పింఛన్ గా పునరుద్ధరించి అందించడం మహిళల పాలిట వరంగా తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, మాజీ ఎంపీటీసీ సుంకన్న కొనియాడారు. శుక్రవారం ఉరవకొండ మేజర్ పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో సామాజిక పింఛన్ల కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్లు అందజేశారు. అదేవిధంగా ఉరవకొండలోని 1 నుంచి 5 సచివాలయాల్లో 38మంది వితంతువులకు స్పౌజ్ కేటగిరీ కింద మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు తెదేపా నాయకులు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తో కలిసి అందజేశారు. నాయకులు మాట్లాడుతూ గతంలో భర్త



వృద్ధాప్య పించను పొందుతూ మృతి చెందితే భార్యకు అలాంటి అవకాశం ఉండేది కాదని, భర్త మృతి చెందితే వితంతు పింఛను మంజూరుకు దరఖాస్తు చేసుకొని వేచి చూసే పరిస్థితి ఉండేదని నాయకులు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం మేరకు అలాంటి బాధిత మహిళలు ఎలాంటి దరఖాస్తు చేయకుండానే గతంలో భర్త పొందుతున్న పింఛన్లు వితంతు పింఛనుగా పునరుద్ధరించి బాధిత మహిళలకు బదిలీ చేసే సంప్రదాయాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. స్పౌజ్ కేటగిరీ కింద వితంతు పింఛన్లు పొందిన మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులుకు ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నవసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

### బదిలీ ఉపాధ్యాయుల సన్మాన సభలో ఎంఈఓ 2

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నేటి బాలురకు విద్యద్వారా జ్ఞానాన్ని పెంపొందించి, భావి భారత పౌరులుగా తయారు చేసే నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని ఎంఈఓ2 వెంకటరమేష్ అన్నారు. మండలంలోని డి.కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు విశ్వనాథ్, శాంసన్, రామంజినేయులు, చిత్రయ్య, ఖలందర్, భాగ్యలక్ష్మి, స్వర్ణలతలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన సన్మానించారు. ఉపాధ్యాయుడు విద్యార్థి భవిష్యత్తు కోసం అనుక్షణం పరితపిస్తాడని, ఉపాధ్యాయ వృత్తిని అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థుల గుండెల్లో నిలిచిపోతారని ఎంఈఓ2 వెంకటరమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయరాం నాయక్, ఎస్ఎంసీ చేర్మెన్ మహేష్ ఉపాధ్యాయులు గురుస్వామి, సామ్రాజ్యలక్ష్మి, రోశయ్య, వరహాలు, రాజేశ్వరి, ప్రవీణ్, రామ్మోహన్, భారతి, మురళి, పావని, భారతి, మనోహర్, అనీస్, సీఆర్ఎంటీ మంజునాథ పాల్గొన్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకము అమలు : ఏవో పృథ్వీ సాగర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కొరకు తీసుకున్న కార్యక్రమం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని 2వ తేదీ శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించి రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నారు. ఈ పథకం క్రింద బెలుగుప్ప మండలంలోని 8262 మంది రైతు కుటుంబాలకు సంవత్సరానికి రూ.20,000లు చొప్పున మూడో విడతల్లో జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తెలిపారు. మొదటి విడత రూ.7000లు, రెండవ విడత రూ.7000లు మరియు మూడో విడత రూ.6000లు జమ చేయడం జరుగుతుంది. మొదటి విడత గాను రూపాయలు రూ.5,78,34000.00లు బెలుగుప్ప మండలానికి విడుదల చేయడం జరుగుతుంది. బెలుగుప్ప మండలంలో ఇంకా 245 మంది రైతుల యొక్క బ్యాంకు ఖాతాలు ఎన్పిసిఐ ఇనాక్టివ్ లో ఉన్నవి, ఈ బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేసి తరువాత డ్రా చేసిన యెడల బ్యాంకు ఖాతాలు యాక్టివ్ అవుతాయి. 45 మంది బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్ కాలేదని, అట్టి రైతులు సంబంధిత బ్యాంకు నందు గాని లేదా పోస్ట్ ఆఫీస్ నందు గాని వారి బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. 293మంది రైతుల వివరములు సంబంధిత గ్రామంలోని రైతు సేవా కేంద్రాల నందు పొందవచ్చని తెలిపారు.

## శిక్షణ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నారాయణరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు స్థానిక పోలీస్ స్టేషన్ ట్రైని ఎస్సైగా నారాయణ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కడప జిల్లాకు చెందిన నారాయణరెడ్డి 2024-25 బ్యాచ్ కు చెందిన ట్రైనీ ఎస్ ఐ గా ఐదు నెలల పాటు శిక్షణ పొందనున్నారు. నూతనంగా వచ్చిన ట్రైనీ ఎస్ ఐ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే విధానంలో, ప్రజలతో వ్యవహరించే తీరు, కేసు నమోదు, దర్యాప్తు తదితర అంశాలపై శిక్షణ తీసుకునేందుకు కనేకల్ పోలీస్ స్టేషన్ కు వచ్చినట్లు రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ, ఎస్సై నాగమధు తెలిపారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో సుదర్శన్ వరప్రసాద్



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఏపి పోలీసు కానిస్టేబుల్ ఫలితాల్లో ఉబిచేర్ల గ్రామానికి చెందిన గద్దల సుదర్శన్ వరప్రసాద్ చత్తా చాటారు. శుక్రవారం విడుదల అయిన ఏపి కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో గద్దల నరశింహులు, రామాంజినమ్మ దంపతుల కుమారుడు 186 ర్యాంకు సాదించి కానిస్టేబుల్ గా ఎంపికైయినట్లు తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్న పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకోని దృడ సంకల్పంతో మంచి ఫలితాలు సాధించి కానిస్టేబుల్ గా ఎంపికైనా సందర్భంగా పలువురు అభినందించారు. సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైనందుకు వారి తల్లిదండ్రులు, బంధువులు అనందం వ్యక్తం చేశారు.

## గంబూషియా చేపలతో దోమల వ్యాప్తి నియంత్రణ



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పట్ల తమ వంతు బాధ్యతగా భావించాలని, లేదంటే దోమల ఉధృతితో విష జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉందని పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ తెలిపారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మురికి నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో దోమల నియంత్రణకు పంచాయతీ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో గంబుషియా చేప పిల్లలను వదిలారు. పంచాయతీ పరిధిలోని నాగుల కట్ట బావి, మజీద్ బావి లోని నీటి నిల్వల వద్ద గంబుషియా చేపలను వదిలిపెట్టారు. మురికి నీటి నిల్వలు దోమల ఉధృతికి ఆవాసాలుగా అధికారులు తెలిపారు. వాటిని నియంత్రించేందుకు చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, ఎంఎల్హెచ్పి భారతి, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్, ఆశాలు కళావతి, ప్రభావతి, పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి, మేజర్ న్యూస్ :** గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాలు మేరకు మండలంలోని జక్కలచేరువు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆధార్ కిట్ ను శుక్రవారం గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పెద ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలుకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఆధార్ కేంద్రంను ఏర్పాటు చేసిందన్నారు. ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణమ్మ, వెంకటనారాయణ, రాజన్న హనుమంతురెడ్డితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను శ్రీరంగాపురం గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,692 పెన్షన్లకు గాను 5266 పంపిణీ చేయడం జరిగిందని 92.52 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని, బెలుగుప్ప మండలానికి కొత్తగా 94 పింఛన్లు వచ్చినాయని దానికి సంబంధించి రూ.3లక్షల80వేలు మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు.


## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం..



### సుపరిపాలన తొలి అడుగులో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ

**తాడిపత్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని హరిజనవాడ లో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామని వివరించారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభమవుతుందన్నారు. దీపం వంటి పథకాలతో ప్రజలకు మేలు జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని, ఈ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నా రని అన్నారు.అలాగే వార్డు లో సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త వాహనాలు వచ్చినప్పుడు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ అధికారులు, టిడి పి కౌన్సిలర్స్, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి,మేయర్ న్యూస్ :** పట్టణంలోని 30వ వార్డు భగత్ సింగ్ నగర్ లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఆయన స్వయంగా పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు క్షేమంగా, సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో భారీగా బంగారం, నగదు పట్టివేత

### కారు,నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు



**తాడిపత్రి,మేజర్ న్యూస్ :** వాహనాల తనిఖీల్లో భారీగా బంగారం, నగదు తాడిపత్రి రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు గురువారం రాత్రి సమయంలో రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఒక కారులో 1,123.92 గ్రాముల బంగారం అలాగే రూ. 1,48,700 తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.పట్టుబడిన నగదుకు, బంగారానికి ఎటువంటి బిల్లులు లేనందువలన ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు. కారుతో పాటు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.ప్రొద్దుటూరు నుండి తాడిపత్రికి బంగారం తీసుకువచ్చి వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## నేడు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ప్రారంభం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని ఆ రైతు సోదరులందరికీ తెలియజేయునది ఏమనగా రేపు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకము ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తూర్పు వీరయ్య పాల్యం ,దర్శి, ప్రకాశం జిల్లా నందు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమరాపురం మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 9250 మంది రైతులకు గాను 462.50 లక్షల రూపాయలు అలాగే పిఎం కిసాన్ పథకం కింద 8666 మంది రైతులకు గాను 173.32 లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమవుతాయని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలియజేయశారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**గుత్తి, మేజర్ న్యూస్ :** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 17, 18వ వార్డు జంగాలకాలనీలో పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాధవ్, గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హజరైయ్యారు. కాలనీ నందు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం కాలనీ ఇంటింటికి వేళ్తు ప్రజల సమస్యలు తేలుసుకోని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తు న్నారని తెలిపారు. నియోజకవర్గంలో కొత్త పింఛన్లు ఆధిక స్థాయిలో మంజూరైనట్లు వివరించారు. అంతేకాకుండా అన్నదాత సుఖీభావ పథకం రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నట్లు తెలిపారు. ఆగష్టు 15నుండి మహిళలుకు ఆధార్ కార్డుతో ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మహిళలు కు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ అందజేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు అనుభవంతో అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు పేడుతున్నారని తెలియజేశారు. కాలనీలో రోడ్లు తదితర సమస్యలను కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగ త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, మండల కన్వీనర్ బర్ధివలి, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ, మద్దిలేటి, కేశవనాయుడు, సర్పంచ్ భరత్, లక్ష్మణ్, సూరీ, రామకృష్ణ, జనసేన నాయకుడు పాటిల్ సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకురాలు సునీతతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శింగనమలలో ఫ్రెండ్లీ రాజకీయం.. నడుస్తోందా?



- పైగా రాజకీయం రాజకీయమే... ఫ్రెండ్షిప్ ఫ్రెండ్షిప్పే అంటారు
- కార్యకర్తలారా మీరు ఎప్పుడు తెలుసుకుంటారు...?
- కొందరు నాయకులు ప్రతిపక్ష నాయకులతో చెట్ట పట్టల్...?
- టీడీపీ, వైస్సార్సీపీ మధ్య మాటల యుద్ధం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల టిడిపిలో ఫ్రెండ్లీ రాజకీయం నడుస్తోందా... అంటే అవుననే సంకేతాలే బలంగా వినిపిస్తున్నాయి. ఉదాహరణకు చూసుకున్నట్లయితే టిడిపి స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి వైఎస్ఆర్సిపి పార్టీ పై, ఏకంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తుంటారు. అలాగే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ కూడా అదే కోవలోకే చేరాడు. టిడిపి పార్టీని టార్గెట్ చేయాలంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైనే విమర్శలు చేస్తాడు తప్ప.... స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి పై ఎప్పుడు విమర్శలు ఎప్పుడూ చేయలేదు. వీరి ఇరువురు పార్టీలు వేరైనా వీరి అజెండా మాత్రం ఒకరినొకరు విమర్శించుకోకుండా ఉండేలాగా చూసుకుంటున్నారు అన్న చర్చ జరుగుతోంది. ఇక ఇరు పార్టీల చోట మోట నాయకుల విషయానికొస్తే అధికార పార్టీ నాయకులతో వ్యాపార సంబంధాలు, మద్యం దుకాణాలు, రియల్ ఎస్టేట్, సంబంధించిన వాటిలో దోస్త్ మేరా దోస్త్ అంటూనే... రాజకీయం రాజకీయమే.. ఫ్రెండ్షిప్.... ఫ్రెండ్షిప్పే... అంటూ ఛలోక్తులు విసురుతుంటారు. ఇదంతా ఒక ఎత్తైతే అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష పార్టీలో నాయకుడికి అండగా నిలబడిలోగుట్టు రాజకీయం చేసే ద్వితీయ స్థా యి నాయకులు లేకపోలేదు. అంతెందుకు ప్రస్తుతం ఓ గ్రామానికి సంబంధిం చి యానిమినేటర్ విషయంలోనే అధికార పార్టీలో మూడు గ్రూపులుగా విడిపోయారు. వీరిలో ఓ నాయకుడు ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడు అన్నట్లుగా సమాచారం ఇస్తూ. అన్ని గ్రూపుల వారికి అందరి వాడిలా వ్యవహరిస్తూ... కాలం వెళ్ళదీస్తున్నాడు. మరో అధికార పార్టీకి చెందిన నాయకుడు మేము చెప్పిన వారికి రాకపోతే... గతంలో ఉన్న వాళ్ళనే ఉన్నిస్తాం.... కానీ ఆ వర్గానికి మాత్రం ఆ పోస్ట్ వెళ్లకూడదు అంటూ గ్రామంలో రచ్చ రాజకీయం లేపుతున్నాడు. అయితే శుక్రవారం కార్యకర్తలే వాట్సప్ గ్రూపుల్లో మరి ముఖ్యంగా టిడిపి కార్యకర్తలు వైఎస్ఆర్సిపి జగన్ ఫోటోతో పాటు స్థానిక సమన్వయకర్తను ఫోటో ట్యాగ్ చేస్తూ వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెట్టారు. ఇక వైసిపి కార్యకర్తలు మాత్రం స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి సిద్ధారాంపురానికి మాత్రమే కాదు. నిధులు సమకూర్చడంలో ఆమె సొంత గ్రామం కాబట్టి చేసిండొచ్చు. మిగతా గ్రామాల పరిస్థితి ఏంది.... శైలజానాథ్ ఏ విధంగా అభివృద్ధి పరచాడు... శిలాఫలకాలను చూస్తే తెలుస్తుంది అంటూ టిడిపి వైసిపి కార్యకర్తలు పోటా పోటీగా వాట్సాప్ లో మెసేజ్లు షేర్ చేస్తూ రచ్చ లేపుతున్నారు. ఒకపక్క అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే సుపరిపాలన పేరుతో ఓ కార్యక్రమం, మరోపక్క వైఎస్ఆర్సిపి నాయకులు రీకాలింగ్ పేరుతో చంద్రబాబుని మేనిఫెస్టోను గుర్తుకు తీస్తూ గ్రామాల బాట పట్టారు. ఏది ఏమైనా నాయకులు మాత్రం ఇలా చట్టా పట్టాలు వేసుకుని అన్ని (వ్యాపార )సంబంధాలు కలిగి ఉండడం. దీన్ని గమనించిన కార్యకర్తలేమో అంగీలు చించుకోవడం..రాజకీయం కార్యకర్తలకేనా,నాయకులకు ఉండదాఝ ఈ సంస్కృతి ఎప్పుడు మారుతుందో వేచి చూడాల్సిందే.

## కొత్తగా మంజూరైన వితంతు ( స్పౌజ్ ) పింఛన్లు పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎటువంటి దరఖాస్తు లేకుండా వృద్ధాప్య పింఛన్ పొందుతూ తమ భర్తలు మృతి చెందడంతో వారి స్థానంలో స్పౌజ్ కేటగిరీ కింద వితంతువులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం హర్షనీయమని తెదేపా నాయకులు సిసింద్రీ, నెట్టెం రాము, నరేంద్ర తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రాకెట్లలో స్పౌంజ్ కేటగిరీ కింద కొత్తగా మంజూరైన పింఛన్లను తెదేపా నాయకులు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఐదు మంది వితంతువులకు క్యాటగిరీ కింద ఎలాంటి దరఖాస్తు చేయకుండానే వితంతు పింఛను మంజూరైనట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వెసులుబాటు ఉండేది కాదని, వృద్ధాప్య పింఛన్ పొందుతున్న భర్త మృతి చెందిన మరుసటి నెలలో బాధిత వితంతువుకు ఎలాంటి దరఖాస్తు చేయకుండానే స్పౌజు కేటగిరీ కింద పింఛను మంజూరు చేయడం తమ అదృష్టంగా బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. వితంతువుల శ్రేయస్సు కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. పింఛన్ల మంజూరుకు కృషిచేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్తాడు గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ



గార్లదిన్నె మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. మండలం పరిధిలోని మర్తాడు గ్రామంలో ఆవుల కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ... ప్రతి కుటుంబం సుఖంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండలం మాజీ కన్వీనర్ గోరికాటి వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ చల్ల నాగరాజు, క్లస్టర్ 1 ఇంచార్జ్ ఆవుల శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ కొచ్చేరువు వెంకటేష్, ఐ టి డి పి మండల అధ్యక్షులు మధుమంచి శ్రీధర్, మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ బూడిద కిష్ట, ఉప్పర రమేష్, నల్లాని తాతయ్య, లోడుగు ఎల్లప్ప , రామచంద్ర, బిరే సుబ్బన్న, వెంకటరాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులకు భోజనం ఏర్పాటు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చే సిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ భోజన వసతిని కల్పి స్తున్నారు. శుక్రవారం దాదాపు 60 మంది మహిళలకు ఉచి తంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతివారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద గర్భిణీలకు భోజనం ఉచితంగా అందజే యడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్ర మండలి పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘం వార్షికోత్సవ మహాసభ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల చైతన్య వివో ఇనగలూరు గ్రామైఖ్య సంఘం వార్షికోత్సవ మహాసభను శుక్రవారం నిర్వహించారు. మహాసభకు ఒడిసి క్లస్టర్ డిఆర్డిఏ వెలుగు కోఆర్డినేటర్ కె. రవీంద్ర ముఖ్య అతి థిగా హాజర య్యారు. మొదటగా సమావే శంలో ఆడిట్ నివేదన సభ్యులకు వివ రించారు. వివో ఆదాయ, వ్యయలాభ నష్టాలు, సంఘాల అప్పుల వివరాలు, శ్రీనిధి ద్వారా కొత్త రుణాల మంజూరు, ఏసీ ఎల్ పి లో కొత్త రుణం మంజూరు, బ్యాంకు ద్వారా అర్హత ఉన్న మహిళా సంఘాలకు రుణాల మంజూరు చేయడం, సిఐఎఫ్ అప్పులు వసూలు ఉన్నతి రుణం వసూళ్లు, కొత్త ఈవో కార్యవర్గం పై చర్చించారు. ఈ సందర్భంగానే 2025- 26 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. అధ్య క్షులు గా బి. అంజనమ్మ, కోశాధికారిగా పి. మంగమ్మ లను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సీసీలు రత్నమయ్య సోమశేఖర్ రెడ్డి వివోఏ సుభాషిని, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను పంపిణీ చేస్తామని ఎంపీడీవో విజయలక్ష్మి మండల కన్వీనర్ పంపుకొండప్ప అన్నారు . శుక్రవారం మండల కేంద్రంలో ఉదయం 6 గంటలకు సచివాలయ సిబ్బంది పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి హాజరై నూతన పెన్షన్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నూతన పెన్షన్లు మంజూరైనవే పంపిణీ చేస్తున్నామని అర్హులందరికీ పెన్షన్ అందిస్తున్నామని అన్నారు . అదేవిధంగా మండల కన్వీర్ పంపు కొండప్ప మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్లని రెట్టింపు చేసి అందిస్తున్నారని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాల్ , సాకే నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ,ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్, తలారి శివ ,రాజు తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు .

## ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ షబ్బీర్



అమడగూరు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన నిడుమామిడమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ షబ్బీర్ మృత దేహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం దహన సంస్కారాల కోసం రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద జేశారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### - లిక్కర్ కేసులతో వైకాపా నాయకులకు భయం - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



నల్లచెరువు, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక బసవన్న కట్ట దగ్గర అధికారులు ఏర్పాటు చేసిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో అధికారులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పుడు నుండి ప్రతి నెల ఒకటో తేదీ అవ్వ, తాతలు ముఖాలలో ఆనందం ఉరుకులు పెడుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలులోకి తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ ఉంటే ప్రతిపక్ష నాయకుడు ఓర్వలేక అనవసర రాద్ధాంతం చేస్తూ లేనిపోని వ్యాఖ్యలు చేస్తున్నారని, వైకాపా నాయకులు చేసిన పాపాలు పండి లిక్కర్ కేసుల్లో జైలు జీవితాన్ని గడుపుతున్నారనిన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న శ్రీ సీతారాముల ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామ న్నారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, తహసిల్దార్ జమానుల్లాఖాన్, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఏవో రాజశేఖర్, మాజీ ఎంపీపీలు శివారెడ్డి, మాబు సాబ్, జెడ్పిటిసిలు అబ్దుల్ ఖాదర్, నాగభూషణ్ నాయుడు, సర్పంచులు హర్షవర్ధన్ నాయుడు, సర్పంచ్ రత్నమ్మ. నాగరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, కుండా వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు గుత్త, ప్రసాద్ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు అంజనప్ప, తవలం వేణు, కిరణ్ నాయుడు, సతీష్ చౌదరి, కావిడి ప్రవీణ్, దేవేంద్ర, నాగిరెడ్డి, వేణు, జక్కా లక్ష్మీ నారాయణ, గిలీట్ వెంకటరమణ, జనసేన నాయకులు గోపెన రాంప్రసాద్, సుభాన్, ఫయాజ్ల కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహ బాలికల భద్రత.. చదువు పట్ల శ్రద్ధ వహించాలి..

### - డిఎల్పిఓ శివకు మారి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు వస్తి గృహాలలోని బాలికలకు నాణ్య మైన ఆహారం, వసతి, రక్షణ భద్రతలు కల్పిం చి వారి విద్యాభివృద్ధికి సిబ్బంది కృషి చేయా లని డివిజనల్ పంచాయతీ అధికారి శివకుమారి తెలిపారు. శనివారం స్థానిక బీసీ బాలికలు వసతి గృహా న్ని శివకుమారి ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వసతి గృహం లో బాలికలకు లభిస్తున్న వసతులను, ఆహార నాణ్య తను, త్రాగునీటి సౌకర్యాన్ని, వంటగది, మరుగుదొడ్లను, వసతి గృహంలోని గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చదువు కోసం తల్లిదండ్రులను వదిలి దూరప్రాంతాల నుండి మనపై నమ్మకంతో వసతి గృహం లో ఉంటున్న బాలికల విద్యాభివృద్ధి, రక్షణ భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అవసరాలను గుర్తించి వాటిని తీర్చేలా చర్య లు తీసుకోవాలని సిబ్బందికి సూచిం చారు. విద్యార్థినీల ఉద్దల భవిష్యత్తుకు మన వంతు సాయం అందించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 పథకం అమలు, అవసరాల కుటుం బాల ఎంపిక తదిత రాల గురించి ఆరా తీశారు. మండల కేంద్రంలోని నాలుగు సచివాలయాల పరిధిలో 486 మంది సహకారం అవసరమైన బంగారు కుటుం బాల వారిని గుర్తిం చడం జరిగిందని, దాతల సహకారం కోసం చర్యలు చేపట్టామని, తాత్కా లికంగా సహకారం అవసరమైన కుటుంబాలకు జీవనోపాధి, ఉపాధి కల్పన, వైద్య ఆరోగ్య సేవలు, విద్యా అవసరాలను సచి వాలయ సిబ్బంది ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి మంజు లాదేవి డిఎల్పిఓ కు తెలిపారు. బంగారు కుటుంబాలకు సాయం అందించే దాతలను గుర్తించ డానికి చర్యలు చేపట్టడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, వసతి గృహ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్‌గా సంధ్య ఎంపిక



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం నేరలవంకతండా కు చెందిన బానోత్ రంగా నాయక్ ,కృష్ణమ్మ దంపతుల కుమార్తె బానోత్ సంధ్య శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో సివిల్ మహిళా కాని స్టేబుల్ గా ఎంపిక య్యారు. రంగనాయక్ వ్యవసాయ పనులు చేసుకుంటూ తమ కుమార్తెను ప్రయో జకురాలు చేయాలన్న సంకల్పముతో కుమార్తె సంధ్య పట్టుదలతో ముందుకి వెళ్లాలన్న ఆశయంతో ఉన్నత చదువులు చదివింది. మహిళా సివిల్ పోలీస్ కానిస్టే బుల్ గాఎంపిక కావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని తల్లిదం డ్రులు, కుటుంబ సభ్యులుఆనందం వ్యక్తం చేశారు. చిన్న వయసులో మహిళ సివిల్ పోలీస్ గా ఎంపిక కావడంతో గ్రామస్తులు బానోత్ సంధ్య కు విజయ కేతన శుభాకాంక్షలు తెలియజేశారు. భవి ష్యత్లో మరిన్ని ఉన్నత స్థాయి పదవులు అలంకరించి పుట్టిన గ్రామానికి, దేశ సేవ ప్రజా సేవ చేయాలని వృత్తి విషయంలో అంకిత భావంతో పని చేసి అందరి మన్నలు పొందాలని ఆకాంక్షిం చారు. అక్క సరిత, బావ మురళి నాయక్, అన్న మహేంద్ర, నాయ కులు సహాయ సకారాలతో ఈ స్థాయికి ఎంపిక కావడానికి కృషి ఎనలేనిదిగా కొనియాడారు.

## తల్లిపాలు బిడ్డకు వరం.. ఐసిడిఎస్ సూపర్వైజర్

తనకల్లు, మేజర్ న్యూస్ : తల్లిపాలు బిడ్డకు ఒక వరం లాంటిదని బిడ్డ ఎదుగుదలకు దోహ దం పడుతుందని ఐసిడిఎస్ సూపర్వై జర్ లక్ష్మీదేవి పేర్కొ న్నారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని కొక్కంటి ఎస్సీ కాలనీలో తల్లిపాల వారోత్సవం కార్య క్రమం నిర్వహించారు. పురవీధు లలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆసుపత్రిలో గర్భిణీలకు బాలిం తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే ముర్రు పాలు అమృతము లాంటివి వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్య మైన పోషకాలు లభిస్తాయి బిడ్డను అనేక రోగాల నుండి సురక్షితముగా ఉంచుతుందన్నారు. తల్లిపాలు శిశువును నిమోనియా అతిసార వ్యాధి నుండి కాపా డుతుందన్నారు. తల్లిపాలు పిల్లలకు మేధస్సును మెరుగు పరచడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మరాజు వైద్య సిబ్బం ది శాంతి కల్పన, అంగన్వాడి కార్యకర్తలు వెంకటలక్ష్మి, భాగ్యమ్మ, గంగారత్న, శోభన పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

**- మంత్రి సత్య కుమార్, పరిటాల, చిలకం**



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణాన్ని పచ్చదనంతో నింపుతూ, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్నామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మొదట నూతనంగా గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన పార్కులో మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, నేటి చెట్టు రేపటి శ్వాస అన్న నినాదంతో ప్రజలను మొక్కల పెంపకంలో చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం, గాలి నాణ్యతను మెరుగుపరచడం, పట్టణ సౌందర్యాన్ని పెంపొందించడం ద్వారా ధర్మవరం ప్రజలకు ఆరోగ్యంగా జీవించే వాతావరణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అలాగే విశ్రాంతి, ఆరోగ్య పరిరక్షణ మరియు సామాజిక కలయికకు అనువుగా రూపొందించిన ఈ హరిత ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌లు, మొక్కల పెంపకానికి ప్రత్యేక జోన్లు, నీడతో కూడిన సీటింగ్ ఏర్పాట్లు, అన్ని వయసులవారికి అనువైన పౌర సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పట్టణ సుందరీకరణకు మరో ముఖ్యమైన అడుగుగా, కాలేజ్ సర్కిల్ వద్ద నిర్మించిన మన ధర్మవరం గార్డెన్ ను మంత్రి అధికారికంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య ప్రయోజనం ఈ మూడు లక్ష్యాలను ఏకకాలంలో సాధించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసె సుధాకర్, సందా రాఘవ, కొత్తపేట ఆది, కత్తుల సునీత, కత్తుల బాబ్జి, మహేష్ చౌదరి, ఫణి కుమార్, జనసేన నాయకులు రాజారెడ్డి, బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో ఆటో డ్రైవర్ కుమారుడి ప్రతిభ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో రెడ్డి వారి వీధికి చెందిన రవీంద్ర, అనిత దంపతుల కుమారుడు కురుమాల చంద్రశేఖర్ కి శుక్రవారం విడుదల అయిన కానిస్టేబుల్ పరీక్షలో ప్రతిభను కనపరిచి ఉత్తమ ఫలితన్ని సాధించాడు. ఈ పరీక్షలో 139మార్కులతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 66వ ర్యాంకు సాధించాడు. ఎలాంటి కోచింగ్ లేకుండా సొంతంగా నోట్స్ తయారు చేసుకొని స్నేహితులతో గ్రూప్ డిస్కషన్ చేయడం ద్వారా అనుమానాలు నివృత్తి చేసుకుంటూ, అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. డీఎస్సీ 2019, 2018 కానిస్టేబుల్ ఫలితాల్లో తృటిలో ఉద్యోగం చేజారినా అధైర్యపడకుండా ముందుకు సాగి ఆత్మస్థైర్యం కొరవడకుండా ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి చదువుకొని ఈరోజు తన కలను సాకారం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## రైల్లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడే అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**75 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం...**




**హిందూపురం మేజర్ న్యూస్:–** బెంగళూరు నుంచి హిందూపురం ధర్మవరం గుంతకల్లు మీదుగా ప్రయాణించే రాత్రి వేళలో రైల్లో ఒంటరి'మహిళలే టార్గెట్ గా ఎంచుకున్న ఒరిస్సాకు చెందిన బినోత్ నాయక్ అనే అంతరాష్ట్ర దొంగను రైల్వే పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రైల్లో ప్రయాణించే మహిళల మెడలో నుంచి లాక్కున్న 75 గ్రాములు బంగారు చైన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ధర్మవరం రైల్వే జి ఆర్ పి ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో రైల్లో ప్రయాణించే మహిళలు అప్రమత్తంగా ఉండి మీరు ప్రయాణించే బోగీలో ఇతర ప్రయాణికులను గమనించి అనుమానితులను గుర్తించి వెంటనే రైల్వే హెల్ప్ లైన్ కు సమాచారం అందించి వారు నుండి సురక్షితంగా ప్రయాణించే విధంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని అంతేకాకుండా ఒంటరిగా బాత్రూంలకు వెళ్లకుండా బంధువులను మీ వెంట తీసుకువెళ్లాలని సీఐ అశోక్ కుమార్ తెలిపారు..

## కానిస్టేబుల్ ఫలితాల్లో రాయలసీమ టాపర్ పునీత



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన కురుబ పునీత ( 145) మార్కులతో రాయలసీమ టాపర్ గా నిలిచింది. అత్యంత ప్రతిభ కనబరిచిన పునీతకు అభినందనలు తెలియజేశారు. పోలేపల్లి గ్రామంలో కిరాణా షాపుతో జీవనం సాగించే వరాలమ్మకు ముగ్గురు ఆడపిల్లలే కావడం విశేషం. సునీత వారి రెండో అమ్మాయి. కష్టపడి చదివితే మన పేదరికం అనేది అడ్డు కాదని సునీత నిరూపించింది. పోలేపల్లి గ్రామస్తులు పునీతకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రామగిరి మండలంలోని ఏడు గుర్రాల పల్లి గ్రామానికి చెందిన నాగేంద్రబాబు, బాసి అమృత ఇద్దరు కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని మూడవ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు తెదేపా మైనార్టీ యువ నాయకుడు ఉమర్ క్వా, విఆర్వో అశోక్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు దివ్యాంగులకు రూ. 6వేలు, వితంతువులకు, వృద్ధులకు రూ.4వేలు ప్రకారం పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.

## క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ పై విద్యా ర్థులకు అవగాహన సదస్సును పట్టణంలోని రుషి విద్యాల యాలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధూమపానం ప్రమాదకరమని, వాహనాల నుండి వెలువడే విషపూరిత రసాయన పొగలు పీల్చడం వలన శ్వాస సమస్యలు వస్తాయని తెలిపారు. బయటికి వెళ్లినప్పుడు తప్పనిసరిగా మాస్క్ గాని చేత గుడ్డ గాని ధరించాలని తెలిపారు. అదేవిధంగా సిగరెట్లు, బీడీలు తాగేవారికి దూరంగా ఉండాలని తెలిపారు. స్వచ్ఛమైన ప్రాణవాయువు కోసం ఇంటి ముందర మిద్దెల మీద చెట్లు, మొక్కలు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి, సీఈవో రవీంద్ర, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**- టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు...**



**రామగిరి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజలను అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్తుంది అని రామగిరి టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండలం గంగంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా పింఛనుదారులు ఒకటో తేదీనే పింఛన్ ఇవ్వడం చాలా ఆనందదాయకం అని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజా శ్రేయస్సు కోసమే కృషి చేస్తుంది అని, త్వరలోనే సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తోందని ఇది కూటమి ప్రభుత్వ అభివృద్ధికి నిదర్శనం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగంపల్లి గంగాధర్ నాయుడు, మీసేవ గంగాధర్, సచివాలయ సిబ్బంది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీలో గొట్లూరు విద్యార్థికి ద్వితీయ స్థానం

**- హెడ్మాస్టర్ జగన్నాథం. పిడి రమేష్ బాబు**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం ఆర్డీటీ స్టేడియంలో ఆర్ టి టి సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు జూలై 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించిన టోర్నమెంటు ఫైనల్ మ్యాచ్ లో కొత్తపేట మున్సిపల్ హై స్కూల్ వర్సెస్ జడ్పీహెచ్ఎస్ గొట్లూరు మధ్య జరిగిన పోటీలలో గొట్లూరు జట్టు రణరత్ ద్వితీయ స్థానంలో నిలిచాడని అని హెడ్మాస్టర్ జగన్నాథం తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెడ్మాస్టర్ తో పాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ తోటి విద్యార్థులు ,తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**-మాజీ ఎంపీపీ పరందామ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి ప్రభుత్వం తో నే అభివృద్ధి జరుగుతుందని రామగిరి మాజీ ఎంపీపీ పరందామ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండలం రామగిరి పంచాయతీలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు నూతనంగా మంజూరైనటువంటి వితంతు పెన్షన్లను 15 మందికి అందజేయడం జరిగింది. గ్రామ సచివాలయంలో సెక్రెటరీ ఇబ్రహీం ఆధ్వర్యంలో పెన్షన్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పరందామ యాదవ్ మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఒకటవ తేదీనే పింఛన్ ఇవ్వడం అనేది అభివృద్ధికి సూచనప్రాయంగా మనం చెప్పవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలు ,నాగేష్ నాయుడు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, విండ్ డైరెక్టర్ వై నాగరాజు, శ్రీరామ్ నాయక్, పేపర్ శ్రీనివాసులు ,క్రాంతి ,గణేష్ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మరూరు సొసైటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నూతన పెన్షన్ల పంపిణీ



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మరూరు సొసైటీ అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్ర మాన్ని సచివాలయ సి బ్బంది నిర్వహించారు . ఈ సందర్భంగా శుక్రవారం ఉదయాన్నే సామాజిక పెన్షన్లను సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కేశవ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## గిరి ప్రదర్శన భక్తులకు అల్పాహారం ఏర్పాటు



కదిరి, మేజర్ న్యూస్: కదిరి లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో కాటమరాయుడుగా చెంచులక్ష్మీ సమేతంగా కొండల లక్ష్మీ నారసింహుడు సొతాద్రి కి (కదిరి కొండ) చుట్టూ శ్రీవారి భక్తులు శుక్రవారం ఉదయం ప్రదర్శన చేశారు. శ్రీవారి గిరి ప్రదర్శనకు విచ్చేసిన భక్తులకు ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. గోవిందా నామస్మరణలతో గిరి ప్రదర్శనను భక్తులు చేపట్టారు. కట్టి పట్టణానికి చెందిన కిషోర్ కుమార్ రెడ్డి గిరి ప్రదర్శన చేస్తున్న భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అలాగే ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి సేవాసమితి సభ్యులు మంచినీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కదిరి పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో ప్రసాద్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్న కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ కి భక్తుల తరఫున లక్ష్మి నరసింహస్వామి సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## తల్లిపాలు వారోత్సవాలు



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రం లోని గలిబిపల్లిలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా స్థానిక అంగన్వాడి కార్యకర్త ఆధ్వర్యంలో తల్లి పాలు వారోత్సవాల పై ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి తల్లులకు తల్లిపాలు గురించి, అలాగే బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాపించాలని, ఆ ముర్రు పాలలో వ్యాధి నిరోధకశక్తి తగినంత ఉపయోగాలు ఉంటాయని, తల్లిపాలు బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, తెలియజే శారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గ్రామ స్తులు,ఇతరులు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణ కార్యక్రమం



తలుపుల, మేజర్ న్యూస్: మండలంలోని ఆత్మ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ వేరు శనగ పంటలో సమగ్ర యాజమాన్య పద్ధ తులు, సస్యరక్షణ పద్ధతులతోపాటు ఎరువులు నేలలు, ప్రకృతి ఆరోగ్యం కాపా డుకోవడం భూసార పరీక్షలు చేయించు కోవడం, రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవడం మల్చింగ్ విధానం పాటించడం జీవన ఎరువులు వినియో గించి అధిక శాతం ఎరువులను ఆదా చేయవచ్చన్నారు. జీవన ఎరువులు వాడటం గురించి రైతులకు తలుపుల వ్యవసాయాధికారి మధుసూదన్ తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది వివిధ గ్రామాల రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిడిపిఓ శాంతా లక్ష్మిఆధ్వర్యంలో పరిగిలోని 2అంగన్వాడి సెంటర్లలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సమావేశంలో డాక్టర్ నవీన సూపర్వైజర్ శంకరమ్మ లలిత అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. అనంతరం సిడిపిఓ శాంతా లక్ష్మీ మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు ఆరోగ్య సిబ్బంది వన్నప్ప గర్భిణీ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనగలూరులో తల్లిపాల వారోత్సవాలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యం లో శుక్రవారం అంగ న్వాడీ కార్యకర్తలు తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన గలూరు తో పాటు, గాజుకుంటపల్లి, మిట్టపల్లి, బోడెద్దుల వారి పల్లి గ్రామాలలో కూడా పాల వారో త్సవాల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధికారుల సూచన మేరకు ప్రపంచ తల్లిపాల వారో త్సవాల సందర్భంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వ హించడం జరుగుతుందన్నారు. గర్భవ తులు, తల్లులు, చిన్నారులు ఐసిడిఎస్ ద్వారా ప్రభుత్వం అం దించే సేవలను ఉప యోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని అంగన్వాడి కార్య కర్తలు తెలిపారు. తల్లి పాల ద్వారా బిడ్డకు శ్రేష్టమని తెలిపారు. అంతకుముందు అంగన్వాడి కార్య కర్తలు ఆయా గ్రామాల్లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, కళావతి, విమలమ్మ, సరస్వతి, రమణమ్మ, అమ్మాజీ, తోపాటు ఆయాలు , లబ్ధి దారులు పాల్గొన్నారు.

# నూతన పింఛన్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కార్య క్రమంలో భాగంగా శు క్రవారం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంక టప్రసాద్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని 10 వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదు న్నిసా బహువుద్దీన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. వార్డు పరిధిలోని సయ్యద్ వీధి, కుమ్మర వీధి, గాంధీ నగర్ ఏరియా లలో పెన్షన్ తీసు కుంటూ చనిపోయిన భర్తలకు బదులుగా నూతనంగా వారి భార్యలకు 7 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు కావడం జరిగింది. నూతన పింఛన్ దారులకు వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాద్ ఉన్నిసా బహువుద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లా డుతూ వితంతు వులకు, వికలాంగులకు, వృద్ధులకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకా లలో భాగంగా పెన్షన్ పెంచి ఒకటవ తేదీనే మీ ఇంటి దగ్గరే అందిస్తున్న ముఖ్యమంత్రికి కృత జ్ఞతలు తెలుపాలని, రానున్న రోజుల్లో పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని తెలిపారు. 10వ వార్డులో 272 మంది లబ్ధిదారులకు రూ. 11,72,500లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ నాయ కులు రహమతుల్లా, గౌస్పీర్, వలి, రషీద్, జుబేదా, చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# కాళ సముద్రంలో క్షయ వ్యాధిపై అవగాహన



కదిరిరూరల్ , మేజర్ న్యూస్ : కదిరి రూరల్ కాళ సముద్రం గ్రామంలో శుక్రవారం క్షయ వ్యాధిపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. టిబి సూపర్వైజర్ శ్రీనివా సులు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలించే దిశలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజ లందరూ సహకరించి టిబి రహిత దేశంగా చేయాలని పిలుపు నిచ్చారు. ఇందుకోసం ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి తమ ఊరిని తామే కాపాడుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలందరూ క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించడానికి సహకరించి ఈ క్రింది లక్షణాలు ఉన్న వారిని గల్ల పరీక్ష కేంద్రాలకు పంపాలని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు సాయం త్రం పూట జ్వరం, ఆకలి లేకపోవడం, గళ్ళలో రక్తం పడడం, బరువు తగ్గిపోవడం గొంతు కింద గడ్డలు రావడం, అలసట ఇలాంటి లక్షణాలు ఉన్న వారందరినీ దగ్గ ర్లోని ప్రభుత్వ ఆసుప త్రికి పంపి గల్ల పరీక్షలు చేయించాలని కోరా రు. ముఖ్యంగా ఇంతకుముందు టీబీ మందులు వాడిన వారు వారి ఇంటిలోని వారు చుట్టుపక్కల వారు 60 సంవత్స రాలు పైబడిన వారు ధూమపానం, ఆల్క హాల్ తీసుకునేవారు, మధుమేహ వ్యాధి గ్రస్తులు చేయించు కోవాలని తెలిపారు. ఒకవేళ గల్ల పరీక్షల్లో పాజిటివ్ వస్తే వారికి ఆరు నెలలు మందు లు ఇస్తారని, పౌష్టిక ఆహారం కొరకు రోగి యొక్క ఖాతాలో నెలకు రూ.1000 చొప్పున ఆరు నెలలకి రూ. 6 వేలు ప్రభు త్వము అందజే స్తుందన్నారు. ఒకవేళ గల్ల పరీక్షలు నెగిటివ్ వస్తే లక్షణాలు అలాగే ఉంటే అతనిని ఎక్సరేకి రిఫర్ చేసి ఎక్సరేలో పాజిటివ్ వస్తే కూడా ఆరు నెలలు మందులు అందజేస్తారు. ఇది ప్రతి వ్యక్తి తెలుసుకొని తన ఊరు బాగుం డాలని ఉద్దేశంతో అందరినీ కలుపుకొని అందరికీ అవగాహన కల్పించుకొని మన పల్లెను మనమే రక్షించుకోవాలి అని సూపర్వైజర్ శ్రీనివా సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్త రమాదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - మోసం గ్యారంటీ



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వలస, నిద్ర గట్ట గ్రామాలలో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీల వారీగా కమిటీ ఏర్పాటు , బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈర లక్కప్ప, రాష్ట్ర వైకాపా కార్యదర్శి మధుమతి రెడ్డి, రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంత రాజు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, హాజరయ్యారు. ఈ సందర్భంగ వైయస్సార్ కాంగ్రెస్ ముఖ్య నేతలు స్థానిక నాయకులు కార్యకర్తలను దేశించి మాట్లాడుతూ బాబు షూరిటీ కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు కార్యకర్త సమిష్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైకాపా ముఖ్య నాయకులను టార్గెట్ చేస్తూ ఇబ్బందులు పాలు చేస్తున్నట్లు దీన్ని గమనించి పట్టు వదలని విక్రమార్కుల క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు వైకాపా అధినేత జగన్ కు అండగా నిలవాలని ఆయన కోరారు. కష్టపడిన ప్రతి వైకాపా నాయకుడికి సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా పార్టీ కోసం సమిష్టిగా కష్టపడే నాయకున్ని కమిటీలో ఎంపిక చేసుకొని రాబోవు రోజుల్లో పంచాయతీ పరిధిలోని అన్ని సంక్షేమ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలోనే నిర్ణయాలు తీసుకుని సువర్ణ అవకాశం మీ అందరికీ కల్పిస్తామని ఆయన తెలిపారు. బలంగా గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితులను బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్లే కార్డు లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, వీరకేత గౌడ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, ఎంపీటీసీ నారాయణ గౌడ్, సర్పంచ్ నాగవేణి జితేంద్ర, నాగన్న గౌడ్, నాగేంద్రప్ప, జుంజప్ప, శివలింగ యాదవ్, మాల మహానాడు మండల అధ్యక్షుడు, వైకాపా సీనియర్ నాయకుడు నరసింహమూర్తి, మైనారిటీ నాయకుడు ఇషాక్, నవీన్ కుమార్, మాజీ డీలర్ రాజప్ప, దాసే గౌడ, మండల ప్రధాన కార్యదర్శి కరియన్న, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు నిద్ర గట్ట నటరాజు, విమలాక్షి, ఈరన్న, మంజునాథ్, ఏ నారాయణప్ప, పేలుబండ ప్రసాద్, జెకె మూర్తి, నియోజకవర్గ బూత్ ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి, బీసీ సెల్ శివకుమార్, డీలర్ శివలింగప్ప, కాంతరాజు, నిద్ర గట్ట మంజునాథ్, భీమరాజు, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులుగా దేవరెడ్డిపల్లి రాజేష్



రాయదుర్గం, మేజర్ న్యూస్: విశ్వహిందూపరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షులుగా తన పనితీరును నిశితంగా పరిశీలించిన రాష్ట్రస్థాయి నాయకత్వం తనను అభినందిస్తూ, నెల్లూరు లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారని దేవరెడ్డిపల్లి రాజేష్ శుక్రవారం వెల్లడించారు. వీహెచ్పీ ఆశయాలకోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, ప్రజల్లో హిందూధర్మం పై చైతన్యం నింపడం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని ఆయన తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా రాయదుర్గం నియోజకవర్గంలో హిందుత్వంపై చైతన్యం నింపడం కోసం అలుపెరగ కుండా పనిచేశానని, పట్టణ నడిబొడ్డున భజరంగి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేసినట్లు తెలిపారు. ఇదే ఉత్సాహంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేసి, విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళతానని ఆయన స్పష్టం చేశారు.

## ప్రకాష్ రెడ్డికి నిద్రలో కూడా

# పరిటాల రవి గుర్తుకొస్తున్నారు

**- నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి పోతున్నావ్..**

**- పాపం పేటలో ఇంటింటికి పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి పరిటాల రవి అనే పేరు నిద్రలో కూడా గుర్తుకొచ్చి ఉలిక్కిపడి లేస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో శుక్రవారం ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరై స్థానిక రామాలయం వీధిలో ఇంటింటికి వెళుతూ లబ్ధిదారులను నేరుగా కలిసి పాత పెన్షన్లతో పాటు కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఒకటవ తేదీ ఇంటి తలుపుతట్టి ఇస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి నెల 42 వేల మందికి సుమారు 19 కోట్ల రూపాయలతో పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పుడు కొత్తగా 631



పింఛన్లు మంజూరయ్యాయని.. వీటికి అదనంగా 25 లక్షల 20 వేలు రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు తమ పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారని లబ్ధిదారులు చెబుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ఆయన ఏ సమావేశం నిర్వహించిన పరిటాల రవి పేరు లేకుండా ఉండదన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులకు పరిటాల రవి నిద్రలో కూడా గుర్తుకొచ్చి వణుకు పుట్టిస్తున్నారన్నారు. ఆయన చనిపోయి 20ఏళ్లు అయినా వారికి ఆ భయం పోలేదన్నారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో యధేచ్ఛగా, దోపిడీలు, దౌర్జన్యాలు చేసిన తోపు సోదరులు ఇప్పుడు కనిపించకుండా పోయారన్నారు. చిన్న కేసు నమోదైతేనే పారిపోయే ప్రకాష్ రెడ్డి... నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి వెళ్తున్నారన్నారు. ఐదేళ్లలో మీరు చేసిన దౌర్జన్యాలు ఏంటో ప్రజలందరికీ తెలుసునన్నారు. పరిటాల రవి హత్యలు చేశారని నిత్యం ప్రచారం చేసే నువ్వు.. గత ఐదేళ్లలో అధికారం ఉండి కూడా ఎందుకు విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చలేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, టిడిపి మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# లింగ నిర్ధారణకు పాల్పడేవారిపై కేసులు నమోదు చేయండి..

**- జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పిసిపీఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల లింగ నిష్పతిని గమనిస్తే బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూన హత్యలు చేయడం, ఆడ పిల్ల వద్దంటూ కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తుంటే పూర్తి ఆధారాలతో తెలియచేయాలన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు,



వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షను అమలు చేయాలన్నారు. అలాగే ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూన హత్యలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్లు, నర్సింగ్ హోములు, ప్రైవేట్ ఆసుపత్రులపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పిసిపీఎన్డిటీ చట్టం ప్రకారం ప్రతి స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి స్కానింగ్‌కు సంబంధించి పూర్తి డాక్యుమెంటేషన్ ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం, మహిళ డిఎస్పీ ఆదినారాయణ, ఐసిడిఎస్ పిడి, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓలు అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

## వైఎస్ జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి

# ఓర్వలేకే పర్యటనలకు ఆంక్షలు

## మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన లకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వేలేకే కూటమి నేతలు పోలీసుల ద్వారా అనేక ఆంక్షలు విధిస్తు న్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంపు కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనకు వేలాదిమంది పోలీసులను అడ్డుపెట్టుకుని పార్టీ శ్రేణులు, ప్రజలు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసినా పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో ఓర్వలేక అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం చేస్తుండటం కూటమి నేతలలోని భయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజానేత అని,ప్రజలు ఆయనను కలవకుండా అక్రమ నిర్బంధాలు,ఆంక్షలు,లాఠీచార్జి లు అపలేవని స్పష్టం చేశారు. కూటమి నేతలు పదే పదే పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే అని ఎద్దేవా చేస్తుంటారని కానీ ఆయన ప్రజలలోకి వస్తే మాత్రం వేలాదిమంది పోలీసులను మోహరించి పర్యటనలను అడ్డుకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కూటమి పార్టీలపై ప్రజా వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్న భయం కూటమి నేతలలో మొదలైందన్నారు.కూటమి నేతలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజాల నుండి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని దూరం చేయలేరని ఆయన స్పష్టం చేశారు.

# తండ్రికి తగ్గ తనయులు..

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పుత్రుల ఆనందోత్సవం

## ముగ్గురు కొడుకులు కానిస్టేబుళ్లుగా ఎంపిక కావడంపై హర్షం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురంలో ఒకే కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు గుత్తికి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ దౌలా ముగ్గురు కుమారులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మహమ్మద్ అలీ, మహమ్మద్ గౌస్, మహమ్మద్ సమీర్ కానిస్టేబుళ్లు ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించారు. ఒకే కుటుంబంలో, అదీ ముగ్గురు సోదరులకు ఉద్యోగాలు రావడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రస్తుతం వీరు అనంతపురంలో స్థిరపడ్డారు. 52 ఏళ్ల వయసులో ప్రతిరోజు ముగ్గురు కొడుకుల కోసం తెల్లవారుజామున నాలుగు గంటలకే గ్రౌండ్ కు వచ్చి వారితోపాటు ఉత్సాహంగా, అన్ని తానై, అహర్నిశలు శ్రమించినట్లు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

# వితంతు పెన్షన్లు పంపిణీ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల వ్యాప్తంగా కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం భాగంగా శాసన సభ్యులు నందమూరి "బాలకృష్ణ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చిలమత్తూరు టీడీపి. కన్వీనర్ ఎగువింటి శ్రీనివాస్, జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్, టీడీపి. జనసేన, నాయకులు పంపిణీ చేశారు. ఏ కష్టం వచ్చినా ఎల్ల వేళలా మీకు మేము న్నాం అంటూ కొండం త భరోసా కల్పిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు గౌరి శంకర్, లక్ష్మీ నారా యణ యాదవ్, మంజు, చంద్ర, నాగేం ద్ర, వేణు, ఆటో రామంజి, జగదీష్, నారాయణస్వామి, సచివాలయ ఉద్యో గులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# ప్రజా సమస్యల పరిష్కారంలో శ్రీరామ్ చొరవ అభినందనీయం

- స్వచ్ఛ ధర్మవరంగా మార్చేందుకు కృషి చేస్తాం..
-మంత్రి సత్యకుమార్
- ధర్మవరంలో అడుగు పెట్టగానే ఆహ్లాదం పలుకరించాలి
- ఇదే మా ప్రభుత్వ లక్ష్యమన్న పరిటాల శ్రీరామ్, చిలక మధు





**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారంలో పరిటాల శ్రీరామ్ చూపుతున్న చొరవ అభి.నందనీయమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. ధర్మవరం పట్టణంలోని 35వ డివిజన్ లో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మంత్రితో పాటు శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు ప్రజల సమస్యల్ని ఓపిగ్గా విన్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులను, సిబ్బందిని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అనంతరం వీరు.. ధర్మవరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద మన ధర్మవరం గార్డెన్?ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. దాతలు రాఘవ, సాయిలు దీని నిర్మాణంలో కీలకంగా ఉన్నారు. మన ధర్మవరం-సిల్క్ సిటీ అనే బోర్డుతో పాటు లవ్ అండ్ లెట్ అజ్ కీప్ ఇట్ క్లీన్ అనే సెల్ఫీ పాయింట్ ను నిర్మించారు. అన్ని వయసుల వారికి అనువుగా ఉండేలా వాకింగ్ ట్రాక్స్, సీటింగ్, మొక్కల పెంపకం వంటి వాటితో డిజైన్ చేశారు. ధర్మవరం ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఈ గార్డెన్?ను నిర్మించామని ఈ సందర్భంగా సత్యకుమార్ అన్నారు. పట్టణాన్ని సుందరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధర్మవరంలో కాలుష్యాన్ని తగ్గించి.. ప్రజలకు ఆక్సిజన్ ఎక్కువగా అందేలా చూస్తున్నామన్నారు. గతంలో ఎవరైనా ధర్మవరానికి వస్తే రేషం మగ్గాలు, పట్టుచీరల వాసన ఎంతో అహ్లాదాన్ని పంచేదని.. ఇప్పుడు దీనికి అదనంగా మంచి ఆక్సిజన్ కూడా స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా చూస్తున్నట్టు చెప్పారు. కాల్ మనీ వేధింపులపై ఈ ప్రభుత్వం కచ్చితంగా చర్యలు తీసుకుంటుందని.. దీనిని కూకటి వేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పట్టణాన్ని అధ్వాన్నంగా మార్చారన్నారు. ఇప్పుడు మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో పరిస్థితులు మెరుగుపడుతున్నాయన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఈ ప్రభుత్వం నెరవేర్చడంతో పాటు స్వచ్ఛ ధర్మవరంగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రీరామ్ చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు. ధర్మవరం రౌడీయిజానికి, దౌర్జన్యాలకు తావు లేదని ఇక్కడ శాంతియుత వాతావరణం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, సందా రాఘవ, బొట్టు కిష్ట, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, కొత్తపేట ఆది తదితరులు పాల్గొన్నారు.

# పీ4తో పేదల అన్ని విధాల ముందుకు నడిపించాలి





- ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం
- పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్
- పీ4 యాక్టివిటీకి రాజకీయాల అతీత మద్దతు అవసరం
- పరిటాల శ్రీరామ్, చిలకం మధు

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంపై సమీక్షించేందుకు ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పీ4 అనేది కేవలం ఒక పథకం కాదు, ఇది ఆరోగ్యంపై ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉద్యమం. ప్రజల ఆరోగ్య సూచీలు మెరుగుపడేందుకు ఇది మార్గదర్శకంగా నిలుస్తోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయడం ద్వారా వాస్తవ సమస్యలకు సరైన పరిష్కారాలను ప్రభుత్వం అందించగలదు, అని మంత్రి అన్నారు. ఇది వైద్య సేవల సరఫరాకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపర్చే దిశగా తీసుకెళ్తోంది. ఇందులో రాజకీయాలకు చోటు లేదు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం, అని స్పష్టం చేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...., పీఫోర్ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యంపై స్పష్టమైన అవగాహన కల్పిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమానికి రాజకీయాల అతీతంగా మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. చిలకం మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ పీ4 అనేది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే సామూహిక కృషి ఫలితం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొంతమంది ప్రాథమిక వైద్య సేవలకు దూరంగా ఉన్న పరిస్థితిని పీ4 ద్వారా అధిగమించవచ్చు. ప్రతి గడపకు ఆరోగ్య సేవలు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలి, అని సూచించారు. ఈ సమావేశంలో పీ4 మెంటర్లు వారి అనుభవాలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మహేష్, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్, బత్తలపల్లి ఎంపీడీఓ నరసింహ నాయుడు, ధర్మవరం ఇన్చార్జ్ ఎంపీడీవో నబీ రసూల్ ముదిగుబ్బ ఎంపీడీఓ శ్రీనివాసులు, తాడిమర్రి ఎంపీడీఓ వెంకట రంగారావు, ధర్మవరం తహశీల్దార్ పీ ఎల్ సురేష్ బాబు, బత్తలపల్లి తహశీల్దార్ స్వర్ణలత, ముదిగుబ్బ తహశీల్దార్ నారాయణ స్వామి, తాడిమర్రి తహశీల్దార్ భాస్కర్ రెడ్డి, సి వి ఏ పి అకాడమీషియన్ సురేంద్ర నాయుడు, నియోజకవర్గ మార్గదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూ పురంలో అనాధ శవానికి అంత్య క్రియలు టీయన్ ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు యుగంధర్ (చింటూ) మిత్ర బృందం, రైల్వే పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు_తెలియని వ్యక్తి దేవరపల్లి సమీపంలో రైలు కిందపడి మరణించిన ఉండడం గమనించిన స్థానికులు సమాచారంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రైల్వే పోలీస్ సిబ్బంది హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వారి కుటుంబ సభ్యుల కొరకు గాలించక ఫలితం లేదనీ శుక్రవారం అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాత్రి గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని గురు వారం రాత్రి మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి తల్లిదండ్రులను కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ని గోరంట్ల మండల అధ్యక్షులుబోయ లక్ష్మి నారాయణ మండల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించి వారికి వినాయకుడి చిత్రపటాన్ని జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వవర్ధన్ రెడ్డి, రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, గోరంట్ల మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ హరికృష్ణ, సునీల్ వైట్ల, పుట్టపర్తి రామంజి, పూల గంగాధర్, శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భజంత్రీ శంకర, జయరాం నాయక్, పుట్టపర్తి మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఆర్మీ హేమేందర్, వెంకటాచలం, హరీష్, మహిళా నాయకురాలు రామంజమ్మ, ముంతాజ్ అమ్మ, లక్ష్మి, పార్వతి బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్



**తాడిపత్రి,మేజర్ న్యూస్:** పట్టణంలోని 21వ వార్డు టైలర్స్ కాలనీలో కౌన్సిలర్ టి.హుస్సేన్ భాష శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి వార్డులో ఉన్న లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా కూటమి ప్రభుత్వం సారధ్యంలో మన రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. అనంతరం వార్డు పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిజైనర్ నాగరాజుకు కూటమి నేతల సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ శాసనసభ్యులు సభ్యులు వరదాపురం సూర్యనారాయణ సూచన మేరకు కూటమి నేతలు చేనేత డిజైన్ డవలెప్మెంట్ జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ డిజైనర్ జుజ్జూరు నాగరాజును వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చరవాణి (ఫోన్) ద్వారా వరదాపురం సూర్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే ధర్మవరం వచ్చి వ్యక్తిగతంగా సన్మానం చేస్తానని, మీలాంటి వారు ధర్మవరానికే కాదు దేశనికి గర్వకారణం అని వరదాపురం సూరి పేర్కొన్నారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం లేపాక్షి లత మండపం నుండి ప్రారంభమైన ధర్మవరం చేనేత పట్టు చీరలు డిజైన్ ను నూతన వరవడిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకోని రావడానికి నాగరాజు కృషిచేయడం అభినందనీయం అని, భవిష్యత్ లో మహిళల అభిరుచి అనుగుణంగా మరిన్ని నూతన డిజైన్లు రూపొందించి అంతర్జాతీయ స్థాయిలో ధర్మవరం చేనేత పట్టు చీరలకు గుర్తింపు తీసుకుని రావాలని వారు నాగరాజును కోరారు. అందుకు అవసరం అయినా సహాయ సహకారాలు అందిస్తానని సూరి హామీ ఇచ్చారు. నాగరాజును అభినందించిన వారిలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కోశాధికారి అంజన రెడ్డి, తెలుగు మహిళ మాజీ రాష్ట్ర కార్యదర్శి సాహెబి, టీడీపీ 2వ వార్డు మాజీ ఇంచార్జి బోడిగల గిరిధర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి యాదవ్, బీజేపీ మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాము, బీజేపీ 6వ వార్డు మాజీ ఇంచార్జి చింత జగదీష్, గందమనేని నారాయణ స్వామి, భారతీయ జనత పార్టీ, తెలుగుదేశం సీనియర్ నాయకులు గోపాల కృష్ణ, రంగనాయకులు, శీన, మాబు, పోతుకుంట మధు, పోతలయ్య, దర్శినమల నాగరాజు, గొడ్డుమర్రి కిష్టా, నారాయణ, గొట్లూరు వీరానారప్ప, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పేద ప్రజల పార్టీ

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, జగదీష్, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సిపిఐ పార్టీ పేద ప్రజల పార్టీ అని, పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో గత నూరు సంవత్సరాలుగా ఎన్నో విజయాలను సాధించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, జగదీష్, జాన్సన్ బాబు జిల్లా కార్యదర్శి వేమయాదవ్, మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా రెండవ మహాసభలు రెండవ రోజు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం సీనియర్ నాయకులు చేనంపల్లి భుజంగం సిపిఐ జెండా పార్టీని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కీర్తిశేషులు తీరంపురం నారాయణ సభ వేదికలో ప్రతినిధుల సభ నిర్వహించారు. సభా అధ్యక్షులుగా వెంకటనారాయణ, సురేంద్ర నాయుడు, వినోద్ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ దేశవ్యాప్తంగా ఎన్నో ప్రజా సమస్యలను పరిష్కరించిన ఘనత పార్టీకి దక్కిందన్నారు. అధికారం లేకపోయినా పేద ప్రజల కొరకు ఎన్నో విజయాలను సాధించడం గొప్ప కార్యమని తెలిపారు. భవిష్యత్ తరాల్లో కూడా సిపిఐ పార్టీ పేద ప్రజలకు మరిన్ని సమస్యలపై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మధు తోపాటు జింక చలపతి, కాటమయ్య, దాదా పీర్, మహదేవ్, కదిరప్ప, శ్రీనివాసులు, వినోద్, బాలస్వామి, శ్రీరాములు, విజయలక్ష్మి, రవి, వెంకట్ నారాయణ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా పచ్చతమ్ముళ్ళ మట్టి దందా

**-అధికారులకు తెలిసినా ఆగని దోపిడీ**

**-బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి చిందనూరు నాగరాజు**





రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాళ్ మండలం మడేనహళ్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూముల నుండి రేయనక, పగలనక వందలాది ట్రిప్పర్లతో కర్నాటకకు మట్టిని తరలిస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగరాజు ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మట్టిదందా సాగిస్తున్న వైనంపై ఫోటోలు విడుదల చేశారు. గత కొన్ని నెలలుగా కోట్లాది రూపాయల మట్టి కర్నాటకకు తరలిపోతోందని ఆయన విమర్శించారు. ఈ దందాపై గతంలోనే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లానని అయినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు ఆక్రమార్కులకు వత్తాసు పలుకడంతో పాటు, వారే అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇదే కాకుండా ఈ మధ్యకాలంలో ఓ భారీ చందా కూడా బహిర్గతం కాగా ఓ అధికారి దానిని కప్పిపుచ్చాడని దుయ్యబట్టారు. అధికారులకు ప్రభుత్వం ద్వారా ప్రజలిచ్చే జీతం సరిపోవడం లేదా? గీతం తక్కువ అయిందా? జీతం, గీతం తో పాటు మూడవ అదనపు ఆదాయం కావాల్సిందేనా? అంటూ ప్రశ్నించారు. జిల్లా స్థాయి అధికారులకు రాయదుర్గం నియోజకవర్గంలో జరిగే దందాల గురించి తెలియదా? లేదా వారి ప్రోద్భలంతోనే అక్రమ దందాలు జరుగుతున్నాయా? అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం నీతి, నిజాయితీ, పారదర్శకత గురించి పుంఖాను పుంఖాలుగా నీతి వాక్యాలు వల్లించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పర్యావరణం గురించి ప్రవచనాలు పలికే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంచిపాలన అందిస్తున్నామని బీరాలు పలుకుతూ ముఖ్యమంత్రి కావాలని కలలుగంటున్న నారా లోకేష్ కు నియోజకవర్గాల్లో ఏమి జరుగుతుందో తెలియదా? లేదా మీ అనుమతులతోనే అక్రమదందాలు జరుగుతున్నాయా? అని దెప్పిపొడుస్తూ ప్రశ్నించారు. లేదా ఈ ఆక్రమ దందాల ద్వారా వచ్చే అక్రమార్జనలో మీకు వాటా ఉందా ? అంటూ ఆనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నీతులు చెప్పే నాయకులు కళ్లుమూసుకుని పాలుతాగిన పిల్లి చందంగా వ్యవహరిస్తే, అది మీ పొరపాటే అన్నారు. మీరు చేసే దందాలు ఎవరికీ తెలియదనుకుంటే మీరు పప్పులో కాలు వేసినట్టే అన్నారు. అక్రమార్కులు చేసే ప్రతి దందా వీడియోల రూపంలో నిక్షిప్తం కాబడుతున్నాయని, సమయం వచ్చినప్పుడు బహిర్గతం కాబడతాయనే విషయాన్ని గుర్తెరగాలని సూచించారు. అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకడం తో పాటు అక్రమార్జన పైనే మొత్తం దృష్టి పెట్టకుండా, ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటున్నామనే భావనతో విధులు నిర్వహించాలని హితవు పలికారు.

# వసతి గృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని.. వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై విద్యార్థులతో కలిసి ఖాళీ ప్లేట్లు, ట్రంకు పెట్టెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వసతి గృహాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని... మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ఓ మలోలాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి లో ఎండి సుల్తాన్, వంశి యాదవ్, బీసీ సెల్ నాయకులు గూగుల్ పుల్లయ్య, నవీన్, కైలాష్, కాశీ మనోజ్ పాల్గొన్నారు.

# పేరూరులో ఘనంగా ప్రపంచ స్కార్ఫ్ దినోత్సవం..



రామగిరి మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా రామగిరి మండలం పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ స్కార్ఫ్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి అరవింద్ మాట్లాడుతూ స్కౌట్ ఉద్యమ పితామహుడు లార్డ్ బెడన్ పవెల్ స్కౌట్ ఉద్యమం ద్వారా ఎంతోమంది సేవాగుణం,నిజాయితీ,దేశభక్తి, నైతిక అభివృద్ధి కలిగిన మంచి పౌరులను తయారు చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాఠశాలలో స్కౌట్ కార్యక్రమాలను ప్రోత్సహించడం కోసం తనవంతుగా పాఠశాలలోని విద్యార్థులకు స్కార్ఫ్ మరియు ఓగల్ ను ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు కబ్ మాస్టర్ పి రవికుమార్ , పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ ,పి పుల్లారెడ్డి ,లక్ష్మీపతి ,ఎస్ ప్రసాద్ , నరేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పేదల సేవే రోటరీ క్లబ్ లక్ష్యం



**- అధ్యక్షులు నాగభూషణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదల పాలిట సేవే రోటరీ క్లబ్ లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్ కోశాధికారి నరేందర్ రెడ్డి క్యాంపు చైర్మన్ జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు సాంస్కృతిక మండలిలో ఈ నెల 10వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వైద్య చికిత్సలు అనంతరం శంకర కంటి ఆసుపత్రి బెంగళూరులో ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం వీరి కోడలు కుమారుడు దాసరి రమాదేవి దాసరి వెంకటేశులు (చిట్టి) వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఇటువంటి అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్, రామకృష్ణ, జయసింహా, రక్త శేఖర్, గట్టు హరినాథ్, పెద్దారెడ్డి, జయ చంద్ర, శివయ్య, బండారు వెంకటచలం, సోలిగాల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# కే ఎస్ ఎన్ కళాశాలలో ఆర్టిఏ యాక్ట్ పై క్విజ్ పోటీలు



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** ఎన్ ఆర్ సి లెవెల్ లో ఆర్టిఏ యాక్ట్ పై క్విజ్ వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు కె ఎస్ ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యలత తెలియజేశారు. కళాశాల స్థాయిలో వివిధ కళాశాలలో ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఈరోజు కే ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో ఈ పోటీలను ఆరు కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యలత సర్టిఫికెట్ మెమొంటోలను అందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ రంగయ్య ఎన్ ఆర్ సి-కోఆర్డినేటర్ రేణుకా దేవి ,షఫీ రామాంజనేయులు రామన్ నాయుడు పర్వీన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్య కోర్సుల పోస్టర్లు ఆవిష్కరణ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ( దూర విద్యా విధానం) పోస్టర్ల ను ఆవిష్కరించిన డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతు రెడ్డి దూర విద్యా విధానం అందిస్తున్న కోర్సులపై పోస్టర్లను ఆవిష్కరించారు... ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మన్న, సన్వర్ భాష మాట్లాడుతూ దూరవిద్య విధానం ద్వారా అయినా పేద విద్యార్థులకు చదువు ముందుకు వెళ్లాలని ఉద్దేశ్యంతో ఆ కోర్సుల్లో రాష్ట్ర ప్రభుత్వమే విద్యా విధానాన్ని కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు... ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహమ్మద్ మునిఫ్, ఏపీటీఎఫ్ లీడర్లు మోహన్ రెడ్డి, జాఫర్, స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్, తెదేపా నాయకులు వన్నూరు స్వామి , గంట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక...









శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలో వివిధ గ్రామాలకు చెందిన యువతి,యువకులు ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఏంపికయ్యారు.వివరాలోకి వెళితే శింగనమల మండల కేంద్రానికి చెందిన భూమిరెడ్డి శ్రీలక్ష్మి,ముంతా కిషోర్ కుమార్ సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు.దీంతో వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా మండలంలో చిన్నజలాలపురం గ్రామానికి చెందిన ముగ్గురు రాజ్ కుమార్ ,మొండిపోగుల రాజేశ్వరి,పట్నం వనజాక్షి, బండి నరేష్, పెద్దమట్ల గొంది గ్రామానికి చెందిన దండు ఉమాదేవి, నాగులగుడ్డం తాండా గ్రామానికి చెందిన భూక్య చిన్న వెంకటేష్ నాయక్ ఏపిఏస్పీ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. తాండా గ్రామానికి చెందిన జరపల శ్రీధర్ నాయక్ సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. వీరందరికి వారి తల్లి,దండ్రులతో పాటు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మరియు మండల ప్రజలు,మండల అధికారులు కానిస్టేబుల్ గా ఏంపికైన వారందరిని అభినందించారు.

## అక్రిడేషన్లు పొడిగింపు వద్దు-కొత్త కార్డులు ఇవ్వాల్సిందే

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఈనెల 5వ తేదీ మంగళవారం జర్నలిస్టులు డిమాండ్స్ డేగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) పిలుపునిచ్చింది. ఈ మేరకు శ్రీసత్యసాయి జిల్లాతో పాటు రెవెన్యూ డివిజనల్ కేంద్రాలు, మండల కేంద్రాలలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులంతా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. 5వ తేదీన జరిగే జర్నలిస్టుల డిమాండ్స్ డే ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, కార్యదర్శి బాబు, ఐజేయూ సభ్యులు శ్రీనివాసులు, ట్రెజరర్ రాము, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు హరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జివి నారాయణ, ప్రకాష్, కె.మురళి కృష్ణలు పిలుపునిచ్చారు. ఇప్పటికే అనేకసార్లు పొడిగిస్తూ వచ్చిన అక్రిడిటేషన్లు ఇక పొడిగించవద్దని, తక్షణమే కొత్తకార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు వారి వారి ప్రాంతాలలో ఈనెల 5వ తేదీ మంగళవారం నాడు ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్ల పొడిగింపును అంగీకరించేది లేదని, కొత్త కార్డులు మంజూరు చేయవలసిందిగా యూనియన్ గట్టిగా డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం దృష్టికి మనసమస్య వెళ్లేలా జర్నలిస్టుల సంఘటిత శక్తిని నిరూపించవలసిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## మరకుంటపల్లి నీటి కష్టాలు..

### 10 రోజులుగా నీటి సరఫరా లేక అవస్థలు

### – అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం

కొత్తచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని మర కుంటపల్లి గ్రామంలో తలమర్ల రోడ్డుకు చెందిన వాసులు గత పది రోజులుగా తాగు నీటి సమస్య నెల కొనడంతో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. కొత్తచెరువు రోడ్డుకు పైపులైన్లు వేసి నీటి సరఫరా ప్రారంభిం చారు. తలమర్ల రోడ్డు కు ఉన్న ఇళ్లకు తమ ప్రాంతానికి నీరు రావడం లేదని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి ఇటీవల కొత్తచెరువు ప్రధాన రోడ్డుకు మాత్రమే పైప్‌లైన్ వేసి నీటి సరఫరా ప్రారం భించారు. అయితే తలమర్ల రోడ్డు వైపు ఉన్న ఇళ్లకు నీటి కనెక్షన్ ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని పంచా యతీ కార్యదర్శి అశోక్ కుమార్ కి ఫోన్ ద్వారా తెలిపామని, అలాగే సర్పంచ్ దృష్టికి సైతం తాగునీటి సమస్యను వివ రించడం జరిగిం దన్నారు. పైప్లైన్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారని... పది రోజులైనా కూడా సమస్య పరిష్కరిం చలేదని వాపోయారు. వర్షాకాలంలో కూడా తాగునీటి కోసం ఇంత ఆందోళన ఉండడం వల్ల ప్రజలు అధికా రులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మా పక్క కాలనీకు నీరు వస్తు న్నా, మాకు మాత్రం రావడం లేదు. అధి కారుల మాటలు మాటలు గానే మిగిలి పోతున్నాయి, నీటి సమస్య మాత్రం తీర్చడం కాలనీ మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులైన చర్యలు చేపట్టి నీటి సమస్య పరిష్కరిం చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం పంటల పరిశీలన



మడకశిర,మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ మహిళా రైతు రజిని సాగు చేసిన పత్తి మోడల్ ను అదేవిధంగా అదే గ్రామానికి చెందిన రైతులు రమేష్ లోకేష్ సాగుచేసిన ఆఫ్ మూన్ మోడల్ ను ఆర్ వై ఎస్ ఎస్ ఈ వి సి విజయ్ కుమార్, డిపిఎం లక్ష్మానాయక్ అదే విధంగా అధికారులు ప్రకృతి వ్యవసాయ పంటలను, వివిధ మోడల్ లను వారు పరిశీలించారు. అనంతరం గంగులావాయి గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులు శివ కుమార్, ఆనందప్ప సాగుచేసిన పాతరకానికి చెందిన తీగ వేరుశనగ మోడల్ పంట ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎంటిఎల్ రమేష్ రైతులు సాగు చేస్తున్న వివిధ మోడల్లను అధికారులకు ఆయన వివరించారు. రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళిస్తున్న ఎంఎంటిఎల్ రమేష్ ను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు,ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : ల్లమాడ మండలం లోని అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. మొదటగా నల్లమాడలో సిడిపిఓ గాయిత్రి దేవి ఈ కార్య క్రమాన్ని ముఖ్య అతిథిగా హాజర య్యారు. తల్లిపాల వారోత్సవం ప్రాము ఖ్యత గురించి వివరిం చారు. రెడ్డిపల్లి పి హెచ్ సి వైద్యా ధికారిని దీప్తి హాజర య్యారు. అనంతరం దొన్నికోట సెక్టర్ పరిధి లోని గ్రామాలలోని అంగన్వాడి కార్య కర్తలు, సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడి కార్యకర్తలు అరు ణమ్మ, గంగాదేవి, రాజమ్మ, జీవీ లక్ష్మి, ప్రశాంతి,శారద, విజయ, సుభాషిని, నల్లమాడ సెక్టర్ లోని పద్మ, నాగేశ్వరి, తదితరులు ఉన్నారు.



# పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులపై చర్యలు చేపట్టండి

### – సిఐ నగేష్ కు వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.

మడకశిర, మేజర్ న్యూస్': ప్రైవేట్ విద్యాసంస్థల బస్సు ల ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని పట్టణ సీఐ నగేష్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ద్వారా విన్నవించారు. స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ లోని సీఐ కార్యాలయంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల వారు వారి పాఠశాల బస్సులు లో పరిమితి కి మించి విద్యార్థులను బస్సులో ఎక్కిస్తున్నారని, తద్వారా బస్సులు ఓవర్ లోడ్ తో ప్రయాణం చేసేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. బస్సు ఫిట్నెస్, కండిషన్ లేని బస్సులు నడపడం మరి ప్రమాదకరమన్నారు..ప్రైవేటు విద్యా వ్యాపార సంస్థల వారు లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్నారే తప్ప విద్యార్థుల క్షేమం గురించి ఆలోచించడం లేదన్నారు. ప్రవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేసి, ఫిట్నెస్ కండిషన్ లేని బస్సులను సీజ్ చేసే విధంగా తగు



చర్యలు చేపట్టాలని, అదేవిధంగా పట్టణంలోని బాలికల వసతి గృహాలలో సీసీ కెమెరాలు లేవని సంబంధిత అధికారులతో మాట్లాడి, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి విద్యార్థినిల భద్రత పెంచాలని సిఐ నగేష్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ద్వారా విన్నవించారు.. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు ముత్తహిర్, సాయి, దేవ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి

### – ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ డిమాండ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:జిల్లావ్యాప్తంగా అద్దె భవనాలలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించి... సొంత భవనాలు నిర్మించాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని నెం. 2 , 4 ప్రీ మెట్రిక్ బాలుర సంక్షేమ వసతి గృహాలను ఎమ్మెస్ ఎఫ్ నాయకులు సందర్శించి విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుదర్శన్ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులు తక్కువగా ఉన్నారని మూసివేసారన్నారు. అనేక హాస్టల్లో అద్దె భవనాలలో నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయల లో ప్రతినెల రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల లో అద్దె మొత్తాన్ని చెల్లించాల్సి వస్తుందని, సొంత భవనాలు ఉంటే అద్దె భారం తగ్గుతుందని తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించి సొంత



సలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ప్రస్తుతం పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షుడు సాకే నరసింహులు, యువసేన జిల్లా అధ్యక్షుడు రాళ్లపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### – హాజరైన మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, చైర్మన్ నరసింహ రాజు.

మడకశిర, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు స్థానిక పట్టణ పరిధిలోని మాలే రోప్పం గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవిత భాగస్వామి పెన్షన్ పథకం ను వారు ప్రారంభించారు. పెన్షన్ తీసుకుంటూ మరణించిన పురుషుల భార్యలకు జీవిత భాగస్వామి పెన్షన్ పథకం కింద వితంతు మహిళలకు 4000 రూపాయల పెన్షన్ పంపిణీ చేశామని చైర్మన్



నరసింహారాజు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ, పట్టణంలోని 6 సచివాలయాల పరిధిలో మొత్తం 34 జీవిత భాగస్వామి పెన్షన్లు మంజూరయ్యాయని, ఆ పింఛన్లను మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టౌన్ కన్వీనర్ నాగరాజు, మడకశిర టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ రవి, అక్కంపల్లి బాబన్న, ఈశ్వర్, కరియన్న, సోమశేఖర్, చిన్నప్ప, చిక్కన్న నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు శు క్రవారం మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు నందు వార్డు ఇంచార్జ్ ఇనాయత్, సచి వాలయ ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతనంగా రాష్ట్ర వ్యాప్తంగా భర్త మృతి చెందిన వారి భార్యలకు నూతనంగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా వార్డు పరిధిలో పలువురికి పింఛన్లు మంజూరు కాగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదే శాల మేరకు నూతన పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ ఫారుక్ యూనిస్, అతావుల్లా, వస్తాద్, నాయకులు పాల్గొన్నారు.

## దేవుని కట్ట మరమ్మతులకు లక్ష రూపాయలు విరాళం

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో రంగారెడ్డి సర్కిల్ సమీపంలో గల నాగలకట్ట మరమత్తుల చేయించడంకోసం స్తానిక ప్రజలుశు



క్రవారం స్థానిక టిడిపి యువ నాయకుడు పాల్యం చంద్ర దృష్టికి తీసుకెళ్లరు వెంటనే సొంత డబ్బులు లక్ష రూపాయలతో మరమ్మత్తులు చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు విషయం తెలుసుకున్న మండల నాయకులు కన్వీనర్ గోవింద రెడ్డి,సర్పంచ్ బాలాజీ,మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ,శాసన కోట వెంకటేష్,గొరవనహల్లి కాపు సెట్ల సంజీవరయప్ప సర్పంచ్ నాగరాజు పంచాయతీ అధ్యక్షుడు తిప్పేస్వామి,డి ఎస్ ఎల్ శ్రీనివాసులు,వడ్డే శ్రీనివాసులు,మహేష్ దేవుని కట్ట మరమ్మత్తు పనులు పరిశీలించి చంద్రను అభినందించారు.

## సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శిగా ఎం. రమేష్ ఎన్నిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శిగా ఎం. రమేష్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో జరిగిన సిపిఐ రాప్తాడు నియోజకవర్గ 6వ మహా మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శిగా ఎం.రమేష్, సహాయ కార్యదర్శిగా నీళ్ల పాల రామకృష్ణ ఎన్నికయ్యారు. 19 మంది కార్యవర్గ సభ్యులు, 33మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైన రమేష్ విద్యార్థి నాయకుడి నుంచి తన ప్రయాణాన్ని మొదలు పెట్టారు. అనంతరం సీపీఐలో పలు విభాగాల్లో కీలకంగా పని చేశారు. అనంతపురం రూరల్ మండల కార్యదర్శిగా ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారు. ముఖ్యంగా ఇళ్ల పట్టాల కోసం ఆయన చేసిన పోరాటాలు నిర్వహించారు. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఆయన నియోజకవర్గ కార్యదర్శిగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు.

## 13వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ



అనంతపురం మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గౌరవ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు పింఛన్ పంపిణీ కార్యక్రమం ను 13 వ డివిజన్‌లో రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణ స్వామి ఆధ్వర్యంలో నూతనగా విడుదల చేసిన పింఛన్‌లు అడ్మిన్ లు శివ కృష్ణ,హరి కృష్ణ లు టీడీపీ బూత్ కన్వీనర్ లు సురేష్,భారత్,బండి లక్షమన్న,సీనియర్ నాయకులు బుల్లె రామకృష్ణ,డివిజన్ జెనరల్ సెక్రెటరీ చిత్రా నాగరాజు,సచివాలయం సిబ్బంది తదితరులు వారి ఇళ్ల వద్ద కు వెళ్లి అందించారు.

## డిప్యూటీ డైరెక్టర్ రామ నాయక్‌కు కృతజ్ఞతలు

### – మూడో అదనపు జిల్లా కోర్ట్ పీపీగా బాధ్యతలు స్వీకరించిన న్యాయవాది నారాయణ



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : మూడవ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాది నారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తోలుతా ఆయన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ రామ్ నాయక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మూడవ అదనపు జిల్లా కోర్ట్ ఇంచార్జ్ న్యాయమూర్తి హరితను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నిందితులకు శిక్షణబడే, బాధ్యతలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. పీపీ వెంట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ధర్మ సింగ్ నాయక్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

### – ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు అవగాహన కార్యక్రమంలో సిడిపిఓ రాధిక



కదిరి, మేజర్ న్యూస్ : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపిం చడం వల్ల బిడ్డకురోగ నిరోధక శక్తి పెరుగు తుందని కదిరి సిడి పిఓ రాధిక తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కదిరి పట్టణంలోని నిజాం వల్లి కాలనీ అంగనవాడి కేంద్రం -2 నందు సూపర్వైజర్ మమత అధ్యక్షతన వారోత్సవాల్లో పై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ రాధిక హాజరయ్యారు. లబ్ధిదారులను ఉద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ తల్లి తన బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు స్థాపించడం వల్ల బిడ్డ ఎంతో ఆరోగ్యవంతుడిగా ఉంటారని తెలిపారు. ద్వారా బిడ్డకు అనారోగ్య సమస్యల సైతం తక్కువగా ఉంటాయని తెలియ జేశారు. తల్లి పాలు తాపడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని పిల్లల మేధాశక్తి సైతం మెరుగుపడుతుందని వివరించారు. ఆరు నెలల అనంతరం పోషకాహారం తినిపించడం వల్ల బిడ్డ ఆరోగ్యం వంతులుగా ఉంటారని వివరిం చారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలతో పాటు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అడ్డగోలు ఎంఈఓ నియామకాలను రద్దు చేయాలి..

### – ఏపీ వైయస్సార్ టిఏ




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వైయస్సార్ టి ఏ కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో నిర్వహించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను ఉమ్మడి సీనియారిటీ ఆధారంగా ప్రభుత్వ, పంచాయతీరాజ్ విభాగాలకు చెందిన ప్రధానోపాధ్యాయులచే భర్తీ చేయవలసి ఉండగా అలా కాకుండా కేవలం ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ సహోపాధ్యాయులతో భర్తీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది ఏకపక్ష నిర్ణయంలా ఉందని,సర్వీస్ రూల్స్ కు సంబంధించిన కేసు తీర్పు పెండింగ్లో ఉందని అంతవరకు రెండు విభాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులను నియమించాలని, ఇది పంచాయతీ రాజ్ ప్రధానోపాధ్యాయులకు జరిగిన తీవ్ర అన్యాయంగా భావిస్తున్నామన్నారు. కావున అడ్డగోలుగా నియమించిన ఎం ఈ ఓ నియామకాలను వెంటనే రద్దుచేసి మళ్లీ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేడు ఫ్యాప్టో చేయ తలపెట్టిన కార్యక్రమానికి కూడా వైఎస్ఆర్టిఏ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నదని, ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించి మరియు మధ్యంతర భృతిని, డి ఏ లు ప్రకటించాలని, ఏపీ వైఎస్ఆర్టిఏ అనంతపురం జిల్లా శాఖ పక్షా న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, రాష్ట్ర, జిల్లా నాయకులు గోవిందరెడ్డి, రవీంద్రారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, గంగాధర్ రెడ్డి వెంకటరమణ గోపాల్, ఎన్ వెంకట్రెడ్డి, కృష్ణా నాయక్,సిద్ధ ప్రసాద్, రామకృష్ణ, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని సి ఆర్ పల్లి గ్రామంలో వైఎస్ ఆర్సిపి పార్టీ అధ్య క్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆదేశాల శుక్రవారం బాబు షూరిటీ.. మోసం కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ హామీలు, పథకాలు వర్తింప చేశారా అని ప్రజలను అడిగి వైసిపి నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నే వైఎస్ఆర్సిపి నాయకులు సూపర్ సిక్స్ , క్యూఆర్ కోడ్ హామీలపై ప్రజలు స్పందిస్తూ ఏడాది పాలనలో ఒక్కటంటే ఒక్కటి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్య తరగతి , వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు చంద్రబాబు హయాం లో ఎపుడూ జరిగినా మోసాన్ని, అబద్ధపు హామీలను, మోస పూరిత పాలన అంటూ విమర్శిం చారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజశేఖర్, శంకర, హనుమంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, సోము, సురేష్, వెంకటేష్, వెంకటరమణ, ప్రతాప్ రెడ్డి, సుబ్బిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారా యణరెడ్డి, నాగేంద్ర, జస్వంత్, విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అల్లావుద్దీన్, ప్రతాప్, తనకల్లు మండల నాయకులు భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, మాధవరెడ్డి, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి , ఎంపీటీసీ రమణ,కొండకమర్ల ముస్తఫా,బిఎస్ కలాం, బిఎస్ నిజాం, విజయ లక్ష్మమ్మ, రమణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కొండయ్య, రెడ్డిపిరా, నరసింహారెడ్డి, రవి, చంద్ర, శంకర, జగదీష్,తాహిర్, అమీర్, రమేశ్ నాయక్, రమణ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి , సూర్యనారాయణ ,నరేంద్ర ,ప్రకాష్ ,భయ్యారెడ్డి ,ఇక్బాల్ ,జనార్ధన్ రెడ్డి ,కొండయ్య, రెడ్డిపిరా, తాహిర్, రమణారెడ్డి,అమీర్ , చంద్ర మోహన్, ఈశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల అనారోగ్య సమస్యలపై వీసీ వివరణ



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రంలో ని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల కు అనారోగ్య సమస్యలపై యూనివర్సిటీ వీసీ కోరి శుక్రవారం వివరణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల వేసవి సెలవుల తర్వాత జూలై 21న తిరిగి ప్రారంభించబడిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సీనియర్ విద్యార్థులు విశ్వవిద్యాలయానికి రిపోర్ట్ చేశారనీ, హాస్టల్‌లో ఉంటున్న సీనియర్ విద్యార్థులు 223 మంది బాలురు, 273 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. వీరిలో మరికొందరు ఇంకా రిపోర్ట్ చేయాల్సి ఉంది. జూలై 30 నాటికి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు నివేదించబడలేదు. బుధవారం నుండి కొత్తగా పిజి విద్యార్థులు చేరడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటివరకు 23 రాష్ట్రాల నుండి 274 మంది విద్యార్థులు రిపోర్ట్ చేశారు. ఇంకా కొంతమంది రిపోర్ట్ చేయాల్సి ఉంది. జూలై 31 రాత్రి 43 మంది విద్యార్థులకు జలుబు మరియు గొంతు ఇన్ఫెక్షన్లతో జ్వరం లక్షణాలు కనిపించాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు తక్కువగా ఉండటంతో వారిని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి విశ్వవిద్యాలయం బస్సు మరియు అంబులెన్స్‌ను ఏర్పాటు చేసింది. 54 మంది విద్యార్థులలో 26 మంది ఓ పి డి కాగా, 17 మంది విద్యార్థులు అడ్మిట్ అయ్యారు. 17 మందిలో ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఆస్తమా కారణంగా జ్వరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండటం వల్ల పరిశీలనలో ఉన్నారు. మిగిలిన వారు హాస్టల్‌కు తిరిగి వచ్చారు. మిగిలిన విద్యార్థులను తనిఖీ చేయడానికి విశ్వవిద్యాలయం బుక్కరాయ సముద్ర ప్రభుత్వ ఆసుపత్రిని అభ్యర్థించింది. శుక్రవారం ఉదయం నుండి వారు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. నిన్న రాత్రి నుండి, విశ్వవిద్యాలయ సిబ్బంది, వార్డెన్లు వారిని పర్యవేక్షించే పనిలో ఉన్నారు. శుక్రవారం ఉదయం డీన్, అధ్యాపకులు కూడా ఆసుపత్రిని సందర్శించారు. విద్యార్థులు 23 రాష్ట్రాల నుండి ప్రయాణాలు చేసి వచ్చారు. వీరిలో చాలా మంది ఈశాన్య ప్రాంతాల నుండి వచ్చినవారున్నారు. వాతా వరణ పరిస్థితులలో మార్పు కారణంగా ప్రభావితమయ్యారు. ఎటువం టి ఆహార కల్తీ జరగలేదు. త హసిల్దార్ కూడా క్యాంపస్‌ను సందర్శించారు వివరాలు తెలుసుకున్నారు.

## ఎస్టి హాస్టల్ వార్డెన్‌కు మెమో జారీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని రుద్రంపేట బైపాస్ లో ఉన్న ఎస్టి హాస్టల్ వార్డెన్ గిరిజ ఈనెల 27న ఉదయం 7 గంటలైనా హాస్టల్ విధులకు హాజరు కాకపోవడంతో విధి నిర్వహణలో వార్డెన్ నిర్లక్ష్యంపై సూర్య దినపత్రికలో 28న వార్త ప్రచురితమైంది. దీనిపై జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసరావు స్పందించి సంబంధిత వార్డెన్ గిరిజకు మెమో జారీ చేశారు. హాస్టల్లో ఉండాల్సిన సమయంలో ఎక్కడికి వెళ్లారో వివరణ ఇవ్వాలని వార్డెన్ ను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆదేశించారు. వార్డెన్ కూరగాయల కోసం బయటకు వెళ్లినట్లు వివరణలో రాసిచ్చినట్లు తెలిపారు.

## ఉమ్మడి భూముల సంరక్షణకై ఉద్య మిస్తున్న సర్పంచులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని ఇనగలూరు, వెంకటాపురం, టీ. కుంట్లపల్లి తదితర సర్పంచులు ఉమ్మడి భూములను సంరక్షించుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం గాజుకుంటపల్లి, ఇనగలూరు, నల్లగుట్ల పల్లి, టీ.కుంట్లపల్లి, గొల్లపల్లి, రామి రెడ్డిపల్లి, తూవంకపల్లి తదితర 10 గ్రామా లలోని కొండ గుట్టలను నిషేధాజ్ఞ పుస్తకంలో నమోదు చేయించారు. అభివృద్ధి చేయుకొనుటకు వీలుగా సరిహద్దులు గుర్తించి ఇవ్వాలని తాసిల్దార్ శ్రీనివాసులు రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉన్నారు.

# ఒకే కుటుంబంలో దివ్యాంగా పింఛన్ రూ.6వేలు, వితంతువు పింఛన్ రూ.4వేలు

**1వ తేదీ వస్తే ఆ ఇంటిలో పండుగ వాతావరణం**

**నేడు అన్నదాత సుఖీభవ మొదటి విడత రూ.7వేలు నేరుగా రైతులు ఖాతాలోకి జమ : గుమ్మనూరు నారాయణస్వామి**



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి 24వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు పింఛన్ పొందుతూ మరణించిన భర్త స్థానంలో భార్యకు నూతన వితంతువు పింఛను నూతనంగా విడుదల చేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాలు ఇలాంటి విధానాన్ని రద్దు చేసి వారి కడుపుని కొట్టారు. నేడు మరి మన ప్రభుత్వంలో తిరిగి ప్రారంభం చేశాము. వార్డులో ప్రజలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగినంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13వేల రూపాయలు అందుతున్నాయని, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు మరియు వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయలు ఒకటో తేదీ నెల జీతం లాగా కచ్చితంగా అందుతున్నాయని వారి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమం ఒకటే కాదు అభివృద్ధి కూడా సిసి రోడ్లు డ్రైనేజీ నీటి సమస్యలను పరిష్కరిస్తున్నారని వార్డులోని ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, పెంచలపాడు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులకు గుణశేఖర్, పత్తి హిమబిందు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో యాడికి వాసి విశేష ప్రతిభ



యాడికి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ నియమాకాల కొరకు శుక్రవారం విడుదల చేసిన ఫలితాలలో యాడికి గ్రామానికి చెందిన నేతి బొట్టు శ్రీనివాస్ విశేష ప్రతిభ కనబరిచి కానిస్టేబుల్ గా ఎంపికైనట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ సందర్భంగా విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ యాడికి గ్రామం చిన్న వేపమాను వీధికి చెందిన నేతి బొట్టు రంగప్ప, నేతి బొట్టు లీలావతి కుమారుడు నేతి బొట్టు శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఎపిఎస్పీ) విభాగానికి ఎన్నిక కావడం జరిగిందనీ, ఇతను గత 8 సంవత్సరాల నుండి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ ఒకవైపు కుటుంబానికి ఆర్థిక చేయూతనందిస్తూ, మరోవైపు పోటీ పరీక్షల కొరకు అకుంఠిత దీక్ష దక్షతతో ఏకలవ్య శిక్షణ తీసుకొన్నాడు. అనంతరం పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షలో పాల్గొనడం జరిగిందన్నారు. కానిస్టేబుల్ ఫలితాలలో ఓపెన్ విభాగంలో అతను ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, విజన్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సవిత్ర వ్రత దీక్ష (రిషి మాల ధారణ)తో...

# సనాతన ధర్మం విశ్వవ్యాప్తం

**ఆగస్టు 3 (రేపు) బూదగవి సూర్య దేవాలయంలో రిషి మాల ధారణ దీక్ష విరమణ**

**జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలిరావాలని ఆధ్యాత్మిక వేత్తల పిలుపు**





ఉరవకొండ, మేజర్ న్యూస్ : శ్రీ సూర్య భగవానుని ఎంచుకొని, శ్రీ ఆర్క రిషి మహా గురువు వాక్కు ద్వారా పవిత్రమైన 16 రోజుల సవిత్ర వ్రత దీక్ష అనే రిషి మాల ధారణ ఆధ్యాత్మిక, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగమేనని ఆధ్యాత్మికవేత్తలు శుక్రవారం అన్నారు. మండలంలోని బూదగవిలో వెలసిన సూర్య భగవానుని సన్నిధిలో రేపు ( ఆగస్టు 3 ఆదివారం ) జరిగే రిషి మాల ధారణ దీక్ష విరమణ కార్యక్రమానికి యావన్మంది భక్తులు తరలిరావాల ని ఆధ్యాత్మికవేత్తలు పిలుపునిచ్చారు. రిషి మాలాధారణ పవిత్రత వివరిస్తూ సవిత్ర వ్రత దీక్ష 2024లో మొదలైనట్లు గుర్తు చేశారు. నియమానుసారం ఉత్తరాయణంలో పుష్య మాసంలోనూ, దక్షణాయణములో ఆషాఢ మాసంలోనూ బహుళ షష్టి రోజున మొదలై షోడశరాత్రులు కొనసాగునని తెలిపారు. 16 రోజుల ఋషి మాల ధారణ దీక్షతో భూమిపై వర్షాభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో సకాలంలో వర్షాలు కురిసి ఆ భూములు సస్యశ్యామలంగా మారి అభివృద్ధి చెందిన ప్రాంతాలుగా మారడంతో పాటు విశాలమైన వృక్ష సంపదకు దోహదపడుతుందని వివరించారు. దీక్షను స్వీకరించే భక్తులు సూర్య భగవానుని దివ్య ఆశీస్సులతో ప్రకృతి అభివృద్ధి, ఆరోగ్యాభివృద్ధి, మానవ సమాజాభివృద్ధి పొందడం విశేషంగా తెలిపారు. సూర్య దేవాలయం తిరుపతి, అరుణాచలం వంటి పుణ్యక్షేత్రాలు మధ్య కేంద్ర బిందువుగా ఉండడమే కాకుండా, దక్షణాభిముఖముగా సూర్య భగవానుని మూలమూర్తి ఉన్న ప్రపంచంలోనే ఏకైక ఆలయం కావడం మరింత విశేషమని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి సుమారు 150మంది సవిత్ర వ్రత దీక్షను ఆచరిస్తున్నట్లు, ఎంతో పవిత్రమైన రిషి మాలాధారణ దీక్ష సూర్య భగవానుని సన్నిధిలో జరగడం మహా అదృష్టంగా భావించి, జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలిరావాలని ఆధ్యాత్మిక వేత్తలు ఆహ్వానిస్తున్నారు.

# ఆవులన్న గ్రామంలో సీనియర్ టిడిపి నాయకుడు మృతి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని ఆవులన్న గ్రామంలో సీనియర్ టిడిపి నాయకులు శంకర్ నారాయణ (శివయ్య)(67) అనారోగ్య కారణాల వల్ల శుక్రవారం మృతి చెందాడు. అవులన్న గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు శివయ్య1995వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు 10సంవత్సరాలుగా సింగల్ విండో అధ్యక్షులుగా పని చేశారని, అలాగే 2009-2014 ఐదు సంవత్సరాలు గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. ఇతనికి భార్య అనసూయమ్మ , ఇద్దరు కుమారులు సంతోష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా, శ్రావణ్ కుమార్ డాక్టర్ గా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకులు శివయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# దోమల ఉధృతి నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**మురికి నీటి కాలువల్లో గంబుషియా చేప పిల్లలను వదిలిన అధికారులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో దోమల ఉధృతి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఎంపీడీవో రవి ప్రసాద్, ఉప ఎంపీడీవో సతీష్ కుమార్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి పట్టణంలో దోమల నియంత్రణ చర్యలు చేపట్టారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగు, దోమల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దోమల ఆవాసాలకు నీలాయాలైన చిన్న చెరువు, సమ్మన్న కుంట, తదితర వర్షపు నీరు, మురికి నీటి కుంటల్లో అనంతపురం నుంచి తెచ్చిన 30వేల గంబుసియా చేప పిల్లలను వదిలారు. అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, మురికి కాల్వలను శుభ్రం చేయించారు. పంచాయతీ పరిధిలోని కాలనీవాసులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఎక్కడా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్, తలారి రాఘవేంద్ర, రమేష్, సచివాలయ పంచాయతీ కార్యదర్శి ఆశిర్ బాబు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులందరికీ పింఛన్లు

**గుత్తి, మేజర్ న్యూస్ :**

కుల, మత రాజకీయలకు అతీతంగా అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం అందిస్తుందని అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులు (చికెన్ శీనా) అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాలు మేరకు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో పట్టణంలోని 22వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారం నియోజకవర్గంలో ఎన్నో కొత్త పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. అయా కారణాలతో మరణించి ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి అర్థిక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఎమ్మెల్యే అండగా ఉంటు అయన చొరవతో మరణించిన నేలకే కొత్త పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, ఉచిత సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుధాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు ఈరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకాన్ని ఒకే విడతలో చెల్లించాలి

**అఖిలభారత రైతు సంఘం జిల్లా కోశాధికారి రాయుడు డిమాండ్**



కూడేరు మేజర్ న్యూస్: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అందించే 20వేల రూపాయలను ఒకే విడుదల రైతులకు అందజేయాలని. అఖిలభారత రైతు సంఘం జిల్లా కోశాధికారి ఈ రాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం కూడేరు లోని రైతు కూలీ సంఘం కార్యాలయంలో. ఆయన రైతులతో కలిసి. విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే. ఒకే విడతలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం ఆమాటను. పెడ చెవిన పెట్టారన్నారు. వాటిని ఒకే సారి రైతులకు అందిస్తే వాటిద్వారా ఎరువులు క్రిమి సంహారక మందులు తదితర వాటిని కొనుగోలు చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వెంటనే వాటిని అమలు సేయాలని వారు డిమాండ్ సేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు కడదర కుంట అరవకూరు ముద్దలా పురం తదితరరైతులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు విన్నూత వీడ్కోలు..

మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల జిల్లేడుగుంట గ్రామంలోని గవర్నమెంట్ జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాల నందు విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, భూతన్న, ఉపాధ్యాయులు, ఊటుకూరు సుధరాణి,లలిత,లు బదిలీపై వెళ్లిన సందర్భంగా..ప్రస్తుతం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్, షేక్షావలి, రవి, ఆధ్వర్యంలో ఎస్,ఎం,సి,కమిటీ,చైర్మన్, వైస్,చైర్మన్, గ్రామ ప్రజలు పెద్దల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి మర్యాద పూర్వకంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా.. ఎస్,ఎం,సి,చైర్మన్ లక్ష్మీదేవి, గుండప్ప, మాట్లాడుతూ..ప్రతి వ్యక్తికి జీవితంలో కచ్చితంగా ఏదో ఒక రూపంలో గురువు అవసరం మనిషిలో అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగులోకి తీసుకు రాగల వ్యక్తి శక్తి గురువు.ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యా బుద్ధులు నేర్పించి ఉన్నత స్థానానికి చేర్చి మంచికి మారుపేరుగా నిలిచిన హెడ్మాస్టర్, భూతన్న, శ్రమించి పాఠశాలకు అందించిన సేవల గురించి కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ..బదిలి పై వెళ్లిన ఉపాధ్యాయుల అంకిత భావాన్ని గురించి తెలియజేశారు. తదనంతరం నూతనంగా విధులు,నిర్వహించడానికి వచ్చిన ఉపాధ్యాయులకు గ్రామ పెద్దలు హనుమంతే గౌడు, నరసేగౌడ్, గుండప్ప, విశ్వనాథ్, మంజునాథ్, టైలర్ హనుమంతు, నాగరాజు, రంగ, మాజీ ఎస్, ఎంసి చైర్మన్, నాగరాజు ఘనంగా ఆహ్వానం పలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సునీత, కరియన్న, ప్రభాకర్, ఇందిరమ్మ, మోహన్, లక్ష్మణమూర్తి, ఫరీదా పాల్గొన్నారు.

## ప్రసాద్ కుటుంబానికి వడ్డెర్ల ఆర్థిక సాయం



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దిగువపల్లి గ్రామానికి చెందిన వడ్డే జరిపిటి ప్రసాద్ అనారోగ్య కార ణాలతో మృతి చెందాడు. ప్రసాద్ కుటుంబం వైద్య చికిత్సల కోసం ఉన్న డబ్బులు ఖర్చు కావడంతో జరగాల్సిన కర్మ కాండ కార్య క్రమాలకు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న స్థానిక వడ్డెర సింఘం నాయ కులు స్పందించి తమ దాతృత్వాన్ని చాటు కున్నారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామ ర్శించి తమ ప్రగాఢ సానుభూతి ప్రకటిం చారు. రూ 16వేలు ఆర్థిక సాయం అందిం చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, బాలకృష్ణారెడ్డి, సంఘాల శ్రీనివాసుల తోపాటు వడ్డెర సంగం మండల అధ్యక్షులు ఇడగొట్టు ఆంజనే యులు, రాష్ట్ర ఉపా ధ్యక్షులు, న్యాయవాది మంజునాథ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కన్వీనర్ దండగల చెన్నకేశవులు, గౌరవ సలహాదారులు కుంచపు శ్రీనివాసులు, ఎంపీటీసీ శ్రీనివా సులు, గంగులప్ప, ఆంజనేయులు, అన్నదాత రాజు, మస్తానమ్మ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు పంపిణీ

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలోని బిసరమానేపల్లి గ్రామానికి చెందిన ఈ. లక్ష్మీనా రాయణ నెలరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి భార్య జయలక్ష్మి కి ప్రధాన మంత్రి స్కీమ్ పీఎంజేజే బివై కింద శుక్రవారం రూ. 2 లక్షల చెక్కును వారి ఇంటి దగ్గరకి వెళ్లి బిజెపి మండల అధ్యక్షులు ఎం. నరసింహమూర్తి అందజేశారు. అనం తరం అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వారి ఖాతాలోకి నగదు జమ చేయడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎన్. గిరింద్ర, ఆనందప్ప, బి.చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సిరివరం మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్, సాయి కుమార్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు రాజు, మండల నాయకులు అవినాష్ రెడ్డి, ఈ ప్రకాష్, శ్రావణ్ కుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ చౌడేశ్వరి అమ్మ వారిని దర్శించుకున్న కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప కుటుంబ సభ్యులు

### – ఎమ్మెల్యే కిష్టప్పకు పూర్ణకుంభముతో స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి ఆల యంలో కర్ణాటక రాష్ట్రంలోని దక్షిణ ఉత్తరహళ్లి ఎమ్మెల్యే క్రిష్టప్ప కుటుంబ సభ్యులు శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ చౌడేశ్వరి అమ్మ వారిని దర్శించుకు న్నారు. తొలుత ఆలయ ధర్మకర్త పోట్లా పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కిష్టప్ప కు పూల మాలలు వేసి దుశ్శా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే కిష్టప్ప కుటుంబ సభ్యులకు అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అమ్మవారిని ఎమ్మెల్యే కిష్టప్ప కుటుంబ సభ్యులు వివిధ రకాల పండ్లు, పూలతో అమ్మవారి అలం కరించారు. అమ్మవారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా దక్షిణ ఉత్తర హాల్ ఎమ్మెల్యే క్రిష్టప్ప మాట్లాడుతూ మా ఇలవేల్పు దైవమైన శ్రీ



చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ కృప అన్నారు. శ్రీ చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి ఎన్ని లక్షలైనా ఖర్చు చేస్తానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కిష్టప్ప గతంలో శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం, భక్తుల చేత తీరడానికి విశ్రాంతి గదులు, తదితర ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేశారు. రథోత్సవం పైన గొడుగు, పంచ లోకాలతో చేసిన కలశాన్ని రథోత్సవానికి బహుకరిస్తానన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే కిష్టప్ప కుటుంబ సభ్యులు,తో పాటు మంజునాథ్ , ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్,కృష్ణారెడ్డి దొడ్డం మూర్తి, కృష్ణారెడ్డి, రామిరెడ్డి, సప్లయర్ రమేష్, డాక్టర్ లక్ష్మీనా రాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే వెళ్లి పెన్షన్ అందిస్తున్న అధికారులు



పరిగి మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా శు క్రవారం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి పరిగి మండలం, కోడిగెనహళ్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లిలో బీసీ సంక్షేమ శాఖ జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పర్యటించి స్వయంగా లబ్దిదారులకు అధికారులతో కలిసి పింఛన్లు అందజేసి వారి కుటుంబ యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ ఆదిశేషరెడ్డి జులరెడ్డి శివ వినోద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేద దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలి..

### – జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కరువుకు నిలయమైన, దళితులు అత్యధికంగా ఉన్న అనంతపురం జిల్లాలో పేద దళిత విద్యార్థులకు మెరిట్ తో సంబంధం లేకుండా.. పేదరికం ఆధారంగా దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలని జిల్లా దళిత సంఘాల నాయకులు శుక్రవారం డిసిఓ కార్యాలయంలో సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు చిన్న పెద్దన్న, యూ. రమణ, నగేష్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి ప్రవేశాలకు మెరిట్, క్యాస్ట్ ర్యాంక్ ఆధారంగా సీట్లు భర్తీ చేశారని, ఇంకా అనేకమంది మెరిట్ మార్కులు , ర్యాంకులు తక్కువ వచ్చిన అనేకమంది పేద విద్యార్థులు ఇప్పటికీ సీట్లు లేక చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని, దీంతో చివరకు దళిత సంఘాల నాయకులైన మా దగ్గరకు వచ్చి సీట్లు ఇప్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారన్నారు. దళిత నాయకులైన మేము మా దళిత విద్యార్థులకు సీట్లు ఇప్పించ లేకపోతే.. సంఘాల నాయకులుగా మా వర్గ ప్రజలు వద్ద మాకు విలువ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో పేద దళిత విద్యార్థుల పరిస్థితులను ప్రత్యేకంగా గుర్తించి వారు చదువుకు దూరం కాకుండా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సీట్లు కేటాయించాలని... దళిత సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సి ఓబులేసు, శివశంకర్, రత్నమయ్య, పకీరప్ప, పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు



నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. అనంతపురం నగరంలోని సంగమేష్ నగర్ కు చెందిన నగేష్, వనజ దంపతులు.. నగేష్ కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. భార్య పోషణతో కుటుంబం భారమైంది... వారి పరిస్థితిని గమనించి నిర్మలమురళి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని రెండు నెలలకు సరిపడా 36 రకాల నిత్యవసర సరుకులను వారి నివాసంలో అందించారు. ట్రస్ట్ సభ్యులు రుమళ్ళ హరినాథ్, రుమళ్ళ కావేరి దంపతుల కుమారుడు చిరంజీవి శ్రీదీప్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి సహకరించి నట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న నగేష్ ఆరోగ్యం కుదుటపడి మంచి జీవితాన్ని అనుభవించాలని కోరుకుంటున్నట్లు ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మల మురళి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లక్ష్మి, సుమిత్ర పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి... సిపిఎం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నానాటికి విస్తరిస్తున్న మండల కేంద్రంలో సరియైన స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని, శాశ్వత పరిష్కారం



నిమిత్తం ప్రభుత్వం స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సిపిఎం నాయకులు శుక్రవారం తాసిల్దార్ నారాయణస్వామికి వినతిపత్రం అంద జేశారు. వేలాది మంది నివాసముంటున్న మండల కేంద్రంలో సరి యైన శాశ్వత స్మశాన వాటిక లేకపోవడం, పట్టణ విస్తరణ కార ణంగా అంతిమ దహన సంస్కారాలు చేసుకొనడానికి స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని, స్మశానవార్థిక ఏర్పాటు చేయాలని గతంలో సైతం వినతి పత్రాలు అందజేసిన నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలే దన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా తాసిల్దార్ ను కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సీఐ టీయూ మండల కార్యదర్శి వెంకటేష్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ్జాన్. పకీరప్ప, రహీం, జానకిరామ్, ముత్తు పాల్గొన్నారు.



## బాలికల వసతి గృహం తనిఖీ

లేపాక్షి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తనిఖీ లో భాగంగా వసతి గృహంలోని రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టికను, విద్యార్థినుల కోసం నిల్వ ఉంచిన బియ్యం, కూరగా యలు ఆయన పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థినికి అందించాలని హాస్టల్ వార్డెన్ సరస్వతమ్మకు సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మికి డాక్టరేట్..



అనంతపురం, మేజర్ న్యూస్ : ఎస్కే యూనివర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో పరిశోధన చేసిన మారకరజ్యలక్ష్మి కి శుక్రవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. రెక్టార్ ప్రొఫెసర్ జి వెంకట నాయుడు పర్యవేక్షణలో అనంతపురం జిల్లాలో వేరుశనగ సాగు చేస్తున్న రైతుల ఆత్మహత్యలకు గల కారణాలు... ఆత్మహత్య నివారించే దిశగా తీసుకోవాల్సిన చర్యలు... అన్నదాతకు అందించాల్సిన పథకాల వివరాలపై సమగ్రంగా పరిశోధన చేశారు. ఈ అంశంపై పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ ను ప్రచురించారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా పలువురు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం విజయవంతం చేయండి



అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 01: మండల పరిధిలోని ఈ నెల 3న ఆదివారం ఉదయం 11 గంటలకు వి అగ్రహారం మరియు హలుకూరు గ్రామం వీరాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణం నందు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైకాపా సీనియర్ నాయకుడు రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైకాపా అధ్యక్షురాలు మాజీమంత్రి ఉష్మశ్రీ చరణ్, నియోజకవర్గ వైకాపా సమానాయకర్త ఎస్సిఎల్ ఈరల కప్ప, రాష్ట్ర నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, గంగుల సుధీర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. వి అగ్రహారం మరియు హలుకూరు గ్రామపంచాయతీ వైకాపా ముఖ్య నాయకులు అందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సజావుగా ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలంలోని 16 గ్రామ సచివాలయములకు 7685 మంది పెన్షన్ లబ్ధిదారులకు సంబంధించి రూ.3,45,06,500/- పెన్షన్ మొత్తం విడుదల కావడం జరిగింది అని ఎంపీడీవో యోగానంద రెడ్డి తెలిపారు . ఇందులో ఈనెలలో భర్తకు పెన్షన్ వస్తూ ఉండి మరణించిన 120 మంది వితంతు మహిళలకు కొత్తగా వితంతు పెన్షన్ మంజూరు అయ్యాయన్నారు . 95% పెన్షన్ 7270 మందికి సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి దామోదరమ్మ , పంచాయతీ సెక్రెటరీ ముత్యాల రెడ్డి, గేట్ కృష్ణారెడ్డి మండల కన్వీనర్ పాండు బాలకృష్ణ గుర్రం ఆదినారాయణ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై ప్రత్యేక అవగాహన



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల పరిధిలో తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ లలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు నిర్వహించినట్లు తరిమెల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. తరిమెల విలేజ్ హెల్త్ క్లినిక్ లో బాలింతలకు,గర్భిణీ మహిళలకు తల్లి పాల ప్రాముఖ్యత గురుంచి వివరి%శీ%చారు.బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రు పాలు ప్రతి తల్లి బిడ్డకు తప్పనిసరిగా త్రాగించాలని తెలియజేశారు.మొదటి 6 నెలలు తల్లి పాలు తప్ప ఇతర పాలు ఇవ్వకూడదని తెలిపారు. ఆరోగ్య సమస్యల వలన తల్లీ పాలు లేకపోతే అనంతపురం సర్వజన ఆసుపత్రిలో తల్లి పాల నిధిని ఉపయోగించు కోవాలని తెలియజేశారు. మదర్ మిల్క్ బ్యాంకులో ప్రభుత్వం ఉచితంగా బిడ్డకు పాలు ఇవ్వలేని తల్లులకు సరఫరా చేస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లలితమ్మ,నాగమ్మ, సూపర్ వైజర్స్ ,మెహతాజ్ ,ఏఎన్ ఏంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఈఓల నియామకంలో వివక్ష తగదు...

### - పిఆర్‌టియు, అపస్ ఆధ్వర్యంలో చాక్ డౌన్ - జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ అధికారి పోస్టులను కేవలం ప్రభుత్వ మేనేజ్మెంట్ స్కూల్ అసిస్టెంట్లను నియమించారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్లు ఉమ్మడి సర్వీసు ఆధారంగా భర్తీ చేయాలని అనేకమార్లు ఉపాధ్యాయ సంఘాలు విన్నవిస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఏకపక్షంగా సర్వీసులో సీనియర్ గా కలిగి ఉన్న పంచాయతీరాజ్ ప్రధానోపాధ్యాయులను పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్ లను నియమించడం సమంజసం కాదని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఆపస్, పిఆర్టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జి ధరించి పాఠశాలల్లో చాక్ డౌన్ కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు ప్రయత్నిస్తున్న తరుణంలో అధికారులు ఉమ్మడి సర్వీసు రూల్స్ తో విఘాతం కలిగిస్తూ ఓకే డీఎస్సీ ద్వారా ఎంపికైన కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే సీనియర్ స్కూల్ అసిస్టెంట్ లో నియమించడం సమంజసం కాదని సర్వీసులో సీనియర్ అయినటువంటి పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు తీవ్ర అసంతృప్తికి గురి చేస్తున్నది.



ఒకే డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు కామన్ సీనియారిటీ ప్రకారం మండల విద్యాశాఖ అధికారులుగా నియమించాలని, బదిలీలైన ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలని. 2023 - 2024 వేసవి సెలవుల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్స్ మంజూరు కొరకు ఉత్తర్వులు ఇవ్వాలని ఉపాధ్యాయులకు బోధనేతర పనులు పూర్తిగా తొలగించాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు కి ఆపస్, పిఆర్టియు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా నాయకులు, చంద్రశేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఎర్రిస్వామి, తిమ్మారెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, పి ఎస్ పి నాయుడు, విష్ణువర్ధన్, రామన్న, రమేష్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతున్న పింఛన్ : క్లస్టర్ ఇంచార్జ్

గుమ్మగట్ట, మేజర్ న్యూస్: రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో ఎన్టీఆర్ బరోసా పథకం కింద నూతనంగా మంజూరు అయినా వితంతు పింఛన్లు క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ అటు సమాజంలో ఇటు కుటుంబంలోనూ పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతోందని అన్నారు.ఈనెల నుండి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. కలుగోడు గ్రామంలోకొత్త పెన్షన్లు మంజూరయ్యాయనీ తెలిపారు. శుక్రవారం గుమ్మగట్ట మండలం, కలుగోడు గ్రామంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. అదనంగా పేదలకు అందుతుందన్నారు. ప్రతినెల ఇవ్వటం జరుగుతొందన్నారు. , వితంతువులకు, దివ్యాంగులకు, మంచానబడిన అస్వస్థులకు ఈ సొమ్ము అందిస్తున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు పంచుతున్న ప్రభుత్వం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమేనని గర్వంగా చెపుతున్నామన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు పేదలపై ఉన్న ప్రేమాభిమానాలు తెలియచేస్తోందన్నారు. లబ్ధిదారులకు ప్రతి



నెల ఇంటి వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారు. ఒకవేళ ఒకటో తేదీ ఆదివారం వస్తే 30వ తేదీ శనివారం ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో కొలువుదీరిన ఎన్డీఏ కూటమి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాలు శ్రీనివాసులు,పేదల ఆశీస్సులు, బడుగు, బలహీన వర్గాల ఆదరాభిమానాలు చిరకాలం దండిగా, మెండుగా ఉంటాయని తాను బలంగా విశ్వసిస్తునానన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బి టి పి ప్రాజెక్ట్ చైర్మన్ నాగరాజ్, సీనియర్ నాయకులు తిమ్మప్ప ,గోవిందప్ప, నరసింహప్ప, మల్లికార్జున వీఎల్‌ఏ దేవరాజ్ డీలర్ ఓబన్న, జనార్దన్ రెడ్డి, సచివాలయం సిబ్బంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ...

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల సచివాలయ పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ తో పాటు నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు గ్రామ గ్రామాన శుక్రవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో కూడేరు కడదరగుంట గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ. గతంలో భర్తకు పెన్షన్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని, అకస్మాత్తుగా ఆరోగ్య రిత్యా వారు మరణించడంతో, భర్త పెన్షన్ భార్యకు నూతన పెన్షన్ గా పంపిణీ చేయడం వారి కుటుంబాల్లో చాలా సంతోషకరమైన విషయమని హర్షం వ్యక్తం చేశారు. ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఇది ఒక్క మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే తక్కుతుందని వారుఅన్నారు. కూడేరు గ్రామంలో 14 మందికి కొత్త పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని ఈ పెన్షన్ తీసుకుంటూ మహిళలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం వ్యక్తం చేసి మంత్రి పయ్యావుల కేశవ్ కు రుణపడి ఉంటామని వారు సంతోషాన్ని వెలిబుచ్చారు, అలాగే కడదరగుంట గ్రామం,, నాగిరెడ్డిపల్లి, చోళ సముద్రం,, నారాయణపురం, కలగళ్ల, మండల



వ్యాప్తంగాఅన్ని గ్రామాల యందు పెన్షన్లతో పాటు నూతన పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.పెన్షన్ పంపిణీ 95 శాతం మండల వ్యాప్తంగా పంపిణీ చేయడం జరిగిందని మండల ఎంపీడీవో కుల్లాయి స్వామి విలేకరులకు తెలియజేశారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కూడేరు టిడిపి నాయకులు, బాట వెంకటేష్,జయప్రకాష్ గౌడ్, విజయభాస్కర్ గౌడ్, బొమ్మయ్య,నారాయణస్వామిగొల్ల వెంకటేష్, సుధాకర్, నీళ్ల శివ, అంకె బీమా, ఎద్దుల సుధాకర్, ముని, ధనుంజయ, డీలర్ శివ, కడదరగుంట తెలుగుదేశం పార్టీ నాయకులు గంటముక్కల రమేష్, వడ్డే తిమ్మప్ప, మంగలి రామాంజనేయులు, పయ్యావుల గణేష్, సాకే శివానంద, జానకి నాథ్, నారాయణస్వామి, ఎర్రి స్వామి, అశోక, తరుణ్, చైతన్య కుమార్ తదితరులు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు..